విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 81 | శుక్రవారం, అక్టోబర్ 18, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

గెలవలేమనే అడ్డగోలు హామీలిచ్చారు..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏమీ తెల్వదు..

తెల్వదన్న విషయమూ తెల్వదు

లోపభూయిష్ట విధానాలతో గ్రూప్-1 మెయిన్స్ మళ్లీ రద్దయ్యే పరిస్థితి

పైన జుమ్లా పీఎం.. ఇక్కడ హౌలా సీఎం.. 25 సార్లు ఢిల్లీకెళ్లి రేవంత్

చేసిందేమీ లేదు.. మూసీ బాధితులకు అండగా ఉంటాం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 17 : "గెలుస్తామని అనుకోకుండా అడ్డగోలు హామీలిచ్చామని ఓ కాంగ్రెస్ మంత్రి ఇటీవల నాతో అన్నారు. మీరే 15 మందిని మార్చుకుని ఉంటే గెలుస్తుండే అని చెప్పారు. నా పేరు చెప్పవద్దంటూ అన్నీ చెప్పేశారు" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ ప్రతినిధులతో ఆయన గురువారం సమావేశమయ్యారు. అంతకుముందు గ్రూప్-1 పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో సమావేశమై వారితో

(మిగతా 2వ పేజీలో)

మూసీకి పునరుజ్జీవం..

మూసీ నది నీళ్లు ఉండాల్సిన ప్రాంతం. నీళ్లు ఉండాల్సిన చోటకు మనం వెళితే.. మనం ఉండే చోటకు నీళ్లు వస్తాయి. చెరువులు, నాలాలు, కుంటలను ఆక్రమిస్తే.. ప్రకృతి ప్రకోపించి అది ఉప్పెనగా మారి కప్పేస్తుంది. ఆ తర్వాత ఎవరూ మిగలరు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉండే నివాసితులు, నిర్వాసితులకు కష్టం, నష్టాన్ని ప్రభుత్వం కల్పించదు. తగిన పరిహారం అందించే తరలిస్తాం. మూసీలాంటి మురికిలో ఉండాలని ఎవరూ కోరుకోరు.

- సీఎం రేవంత్ రెడ్డి

సుందరీకరణ కాదు.. పూర్తి ప్రక్షాళనే

పనికొచ్చే సలహా సూచనలు ఎవరిచ్చినా తీసుకుంటాం

అందరికీ నచ్చేరీతిలో ప్యాకేజీ.. నిర్వాసితుల్ని ఆదుకుంటాం

మూసీపై అఖిలపక్షం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలూ ఏర్పాటు

హైదరాబాద్‌ను గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికిదే అవకాశం

స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, సమతామూర్తి, బుర్జ్ ఖలీఫా వంటి నిర్మాణాల్లో భాగస్వాములైన గ్లోబల్ కంపెనీలతో కలిసి కన్సార్షియం ఏర్పాటు చేశాం

ఎవరికీ ఇష్టం లేదంటే ప్రాజెక్టు ఆపేస్తా.. టెండర్లు రద్దు చేస్తా: సీఎం

బందిపోటు దొంగల్లా పదేళ్లు దోచుకున్న వాళ్లే అడ్డుకుంటున్నారు

బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై రేవంత్‌రెడ్డి మండిపాటు

హైదరాబాద్, అక్టోబరు 17 : "బందిపోటు దొంగల్లా తెలంగాణను పదేళ్లు దోచుకున్న వాళ్లు మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. సుందరీకరణ అంటూ కాస్మెటిక్ కలర్ అద్దాలని చూస్తున్నారు. వాళ్ల మెదడులో మూసీ మురికి కంటే ఎక్కువ విషాన్ని నింపుకొన్నారు. తమ ప్రయత్నం మూసీ సుందరీకరణ కోసం కాదు. పునరుజ్జీవం కోసం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవానికే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ విషయంలో పనికొచ్చే సలహా సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామని అన్నారు. మూసీ నిర్వాసితులకు తాము ఇవ్వాలనుకుంటున్న దానికన్నా మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలంటే అందుకూ తాము సిద్ధమన్నారు. ప్రజల్ని మెప్పించి, వాళ్ల మనసుల్ని గెలిచేలా

(మిగతా 2వ పేజీలో)

కృష్ణా ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద

శ్రీశైలానికి 79 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నాగార్జున సాగర్‌కు 67 వేల క్యూసెక్కులు

బీఆర్ఎస్ హయంలో నాసిరకం చీరలు ఇచ్చి.. మహిళల ఆత్మగౌరవాన్ని కించపర్చారు

గత ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బుకు పది రెట్ల ప్రయోజనాలు మహిళలకు కల్పిస్తున్నాం: సీతక్క

బోరుగడ్డ అనిల్ కు ఈ నెల 29 వరకు రిమాండ్.. రాజమండ్రి జైలుకు తరలింపు

బోరుగడ్డ అనిల్‌ను నిన్న అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఓ వ్యక్తి నుంచి రూ.50 లక్షలు డిమాండ్ చేసిన కేసులో అరెస్ట్

నేడు గుంటూరు కోర్టులో హాజరు

గుంటూరుకు చెందిన వివాదాస్పద వ్యక్తి బోరుగడ్డ అనిల్ ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఇవాళ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అతడికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, పోలీసులు అతడిని గుంటూరు ఐదో అడిషనల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం అతడికి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించింది. దాంతో, పోలీసులు బోరుగడ్డ అనిల్ ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. కర్లపూడి బాబు ప్రకాశ్ అనే వ్యక్తిని రూ.50 లక్షలు డిమాండ్ చేసిన కేసులో

(మిగతా 2వ పేజీలో)

కలిసికట్టుగా వికసిత్ భారత్

కెప్టెన్‌లా కృషి చేస్తున్న ప్రధాని మోదీ.. మనందరం అండగా నిలుద్దాం

పేదరిక నిర్మూలనకు తొలి ప్రాధాన్యం.. కీలకంగా నదుల అనుసంధానం

సాంకేతికతతో చౌకగా వైద్యం.. ఎన్డీయే సీఎంల భేటీలో బాబు ప్రసంగం

అమరావతి, అక్టోబరు 17 : ఎన్డీయే సర్కారు అమలు చేస్తున్న మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, స్కిల్ ఇండియా కార్యక్రమాలు దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ వికాసంతోపాటు... భారత శక్తిని చాటి చెబుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'వికసిత్ భారత్'కు ప్రధాని మోదీని 'కెప్టెన్'గా అభివర్ణించారు. "మోదీ ఒక కెప్టెన్‌గా తన ఆలోచనలతో వికసిత్ భారత్ 2047 కోసం అడుగులు వేస్తున్నారు. ఆయనకు అండగా నిలుద్దాం. అంతా కలిసి భారతదేశాన్ని మరింత వికసిత్ భారత్‌గా మార్చుదాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం చండీగఢ్‌లో నిర్వహించిన ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈభేటీలో ప్రధానంగా 'వికసిత్ భారత్'పై చర్చించారు. పేదరిక నిర్మూలన, ఉద్యోగాల కల్పన, తక్కువ వ్యయంతో విద్యుదుత్పత్తి, నదుల అనుసంధానం, నైపుణ్యం పెంపు తదితర అంశాలపై చంద్రబాబు తన ఆలోచనలను పంచుకున్నారు. "గతిశక్తి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియాలాంటి కార్యక్రమాల ద్వారా దేశం గణనీయమైన పురోగతి సాధించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ప్రజలకు ఎంతో చేరువయ్యాయి. 'జామ్' (జన్‌ధన్, ఆధార్, మొబైల్)కు నైపుణ్యాన్ని (స్కిల్) కూడా జోడించి జామ్స్‌గా మార్చాలి. దీనిద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు" అని చంద్రబాబు పేర్కొన్నారు. తొలుత పేదరిక నిర్మూలనపై దృష్టి పెట్టాలని... రెండో దశలో అసమానతల తగ్గింపుకోసం ప్రయత్నం చేయాలని

(మిగతా 2వ పేజీలో)

అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు హాజరుకానున్న మంత్రి నారా లోకేశ్

ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కోలో ఐటీ సదస్సు

లోకేశ్ వెంట అమెరికా వెళుతున్న ఉన్నతాధికారుల బృందం

హరియాణా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

గెలవలేమనే అడ్డగోలు హామీలిచ్చారు..

చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "తెలంగాణ ఉద్యమంలో మహా ఉద్ధండ పిండాలతో కొట్లాడినం. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి వాళ్లతో కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. అంతటి ఉద్ధండుల ముందు ఈ చిట్టి నాయుడు ఒక లెక్క కాదు. ఈయనతో కొట్లాడదామంటే కూడా మనసు ఒప్పడం లేదు. మొన్న వికారాబాద్ వెళ్లి హైదరాబాద్ చుట్టూ మూడు దిక్కులు సముద్రం ఉందంటాడు. ఆగస్టు 15 రోజు ప్రసంగంలో భాక్రానంగల్ డ్యాం ఉందన్నాడు. రేవంత్ రెడ్డి ప్రకారం.. విప్రో సీఈవో సత్య నాదెళ్ల. ఆయనకు ఏం తెల్వదు. తెల్వదన్న విషయం కూడా ఆయనకు తెల్వదు. పిచ్చోడి చేతిలో రాయి మాదిరిగా ఉంది పరిస్థితి. ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత మన మీద ఉంది. రాష్ట్రంలోని ఏ వర్గం ప్రజలకు కష్టం వచ్చినా.. గాంధీ భవన్, బీజేపీ ఆఫీసకు కాకుండా తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. తెలంగాణ భవన్‌కు వెళ్తే కేసీఆర్ దండు ఉంటదని, న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. హైడ్రా బాధితులు కూడా ఇక్కడికే వస్తున్నారు. చిట్టినాయుడు పాలనలో బాధపడని వాళ్లు లేరు. ఊళ్లలో రైతులు తిడుతున్నారు. తులం బంగారం, బతుకమ్మ చీరలు.. ఏదీ దిక్కులేని పరిస్థితి తెచ్చారన్నారని మండిపడుతున్నారు" అని ఆయన అన్నారు.

గ్రూప్-1 అభ్యర్థులు రోడ్డెక్కినా పట్టించుకోరా?

"గ్రూప్-1 కోసం అశోక్‌నగర్‌లో విద్యార్థులు రోడ్డెక్కారు. గ్రూప్-1 పరీక్షల్లో అన్యాయం జరుగుతుందని వారంటున్నారు. కేసీఆర్ తెచ్చిన 95% రిజర్వేషన్‌కు తూట్లు పొడుస్తున్నారు. స్థానిక పిల్లలకు ఉద్యోగాలు రావాలని కేసీఆర్ ప్రయత్నిస్తే.. మాకు రాకుండా చిట్టినాయుడు చేస్తున్నారని పిల్లలు ధర్నాకు కూర్చున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లలో విద్యార్థులకు అన్యాయం జరిగేలా వ్యవహరిస్తున్నారు. గ్రూప్-1 మెయిన్స్ రాసేందుకు ఇబ్బంది లేదని అభ్యర్థులు చెబుతున్నారు. 3లక్షల మందిలో 30వేల మంది అర్హత సాధించామని చెబుతున్నారు. మెయిన్స్ రాసిన తర్వాత ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల వల్ల పరీక్ష రద్దు అయ్యి మళ్లీ రాయాల్సిన పరిస్థితి వస్తుందంటున్నారు. అశోక్ నగర్‌కు వెళ్లాల్సి ఉన్నప్పటికీ అక్కడ పోలీసులను పెట్టటంతో విద్యార్థులే తెలంగాణ భవన్‌కు వచ్చారు" అని కేటీఆర్ తెలిపారు.

మళ్లీ ప్రజలు మెచ్చే విధంగా దగ్గరవుదాం

తెలంగాణకు ఏ అన్యాయం జరిగినా బీజేపీ వాళ్లు ప్రశ్నించరు. పేదల ఇళ్లు కూల్చినా.. చిట్టి నాయుడు మొత్తం తెలంగాణను నాశనం చేసినా.. బీజేపీ వాళ్లు మాట్లాడరు. ఎందుకంటే బడే భాయ్.. చోటే భాయ్ ఇద్దరూ ఒక్కటే. పైననేమో జుమ్లా పీఎం.. ఇక్కడ హౌలా సీఎం. మనం జాగ్రత్తగా ఉండాల్సింది ఈ రెండు పార్టీలతోనే. మతాన్ని, దేవుడ్ని అడ్డం పెట్టుకుని పిల్లల్ని రెచ్చగొట్టే పార్టీ బీజేపీ. రాష్ట్రానికి బీజేపీ చేసిందేమి లేదు. పదినెలల్లో మన పార్టీ అన్ని కష్టకాలాలను అధిగమించింది. చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఊహించని విధంగా ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి గాయం. కొంతమంది పార్టీ మారటం, మన పార్టీ నాయకురాలు కవితను జైలుకు వెళ్లడం జరిగింది. తలవంచకుండా పోరాటం చేశాం. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఎదురుదెబ్బ తగిలింది. ప్రజలు మనకు రెండుసార్లు అవకాశం ఇచ్చారు.

మూసీకి పునరుజ్జీవం..

ఏం చేద్దామో చెప్పాలని ప్రతిపక్షాల్ని కోరారు. సచివాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మూసీ నది ఇప్పుడు ఎలా ఉంది!? పునరుజ్జీవం తర్వాత ఎలా ఉండబోతోందన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ మురికి కూపంగా మారడంతో దశాబ్దాలుగా హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలు నరకం చవి చూస్తున్నారని, కొందరు మూసీ గర్భంలో మురికి కూపాల్లో మగ్గుతూ దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని, అలాంటి ప్రజలకు మెరుగైన జీవనం అందించాలనే లక్ష్యంతో తాము పునరుజ్జీవానికి పూనుకొంటే అధికారం కోల్పోయిన దుగ్ధతో కొన్ని శక్తులు విష ప్రచారానికి పూనుకుంటున్నాయని మండిపడ్డారు. "450 ఏళ్లకు పైబడిన చరిత్ర ఉన్న చారిత్రక నగరమిది. అన్ని నాగరికతల్లాగే అందమైన మూసీ నదీ తీరంలో ఈ నగరం ఎదిగింది. ఎంతో ఖ్యాతి సంపాదించింది. గోల్కొండ కోట, చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు భవనం వంటి చారిత్రక కట్టడాలతో అలరారుతోంది. దీన్ని ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా మార్చవచ్చు. అందుకు మేం పూనుకున్నాం. దీనికి ఎందుకు అడ్డుపడుతున్నారు? మీ బాధేంటి? మీ అభ్యంతరాలేమిటి? మీ అనుమానాలేంటి" అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. చివరకు మీడియా సైతం మౌనంగా ఉంటోందని, తమ ఉద్దేశాన్ని అర్థం చేసుకోవడం లేదని వాపోయారు. "చెప్పండి.. మీకెవ్వరికీ ఇష్టం లేదంటే.. నేను కూడా ఎల్లుండే ఈ ప్రాజెక్టును ఆపేస్తా. టెండర్లు రద్దు చేస్తా" అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌ను ప్రపంచంలో గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ఇది మంచి అవకాశమని, పర్యాటకం ద్వారానే ఆదాయం పెరుగుతుందని, ఆదాయం లేకపోతే సంక్షేమ పథకాలు అమలుచేయలేమని అన్నారు.అన్నారు.

అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తా..

మూసీ పునరుజ్జీవానికి తాము చేపట్టే పనుల మీద అనుమానాలున్నా, వివరణలు కావాలన్నా, సూచనలు, సలహాలు ఉన్నా అన్ని పార్టీలు తప్పక చెప్పవచ్చని, దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతకంటే పెద్ద వేదికైన అసెంబ్లీలోనే చర్చిద్దామని, ఇందుకు నాలుగైదు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కిషన్ రెడ్డి, ఈటల వంటి ఎంపీల పరిధిలో మూసీ పరివాహక ప్రాంతం ఉన్నందున వాళ్లను కూడా సభకు ఆహ్వానిస్తామన్నారు. ఈ సమావేశాలకు రావాలని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్, నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్‌లకు ఆహ్వానం పలికారు. మూసీ పునరుజ్జీవంపై ప్రతిపక్షాలకు ఎలాంటి అనుమానాలున్నా నోట్ రూపంలో ప్రశ్నావళి పంపితే.. వారి ప్రతి సందేహాన్ని రాతపూర్వకంగా తీరుస్తామని తేల్చి చెప్పారు. ఈనెల 19వ తేదీలోపు అనుమానాలను పంపాలని కేసీఆర్, కిషన్ రెడ్డి, ఒవైసీలతోపాటు కమ్యూనిస్టు పార్టీలకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు కూడా సలహా సూచనలను రాతపూర్వకంగా ఇవ్వాలని కోరారు. వారి స్పందన ఆధారంగా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తానని, తక్షణం శాసన సభ సమావేశాలు ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఒక్క రోజు వృధా చేసినా నష్టమని, దానివల్ల పేదలకు ఎంతో కష్టమని అన్నారు. విపక్షాలతో సమావేశాలను ఏర్పాటు చేసి ఏకాభిప్రాయం తీసుకురావాలని ఇప్పటికే డిప్యూటీ సీఎంను కోరానన్నారు. దీనిపై మీడియా ఎడిటర్లతోనూ చర్చిస్తామన్నారు. పర్యావరణవేత్తలతో చర్చించేందుకు మంత్రివర్గ ఉప సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు.

ఇప్పటి వరకూ ఖర్చు 141 కోట్లే!

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు రూ.141 కోట్లు మాత్రమే ఖర్చు చేశామని సీఎం రేవంత్ తెలిపారు. కానీ, కొందరు ఎక్కడి నుంచో లక్షన్నర కోట్ల లెక్కలు తెచ్చారని, బహుశా కాళేశ్వరంలో ఆ పదం వాడి వాడి.. మూసీ విషయంలోనూ అలవాటుగా వాడేస్తున్నారని ఎద్దేవా చేశారు.

గ్లోబల్ కంపెనీలతో కన్సార్షియం

మూసీ పునరుజ్జీవానికి ప్రపంచంలోని ఐదు కంపెనీల (మెయిన్ హర్డ్ గ్రూప్, రియోస్, కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్, ఝూ, సోమ్)ను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చామని, అన్ని అంశాలను పరిశీలించి ఏడాదిన్నరలో వారు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) ఇస్తారని, ఆ తర్వాతే ఖర్చు తేలుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఇలాంటి ప్రాజెక్టుల్లో పాల్గొన్న ఐదు కంపెనీలను ఎంపిక చేసి, వాటిని ఒక కన్సార్షియంగా ఏర్పాటు చేశాం. ఆరున్నర ఏళ్లపాటు ప్రాజె క్టులో ఇది భాగస్వామిగా ఉంటుంది. ఏడాదిన్నరలో డీపీఆర్ ఇస్తుంది. అందులో పునరుజ్జీవ ప్రణాళిక, నిధుల అంచనా, ఆర్థిక వనరుల కూర్పు, పెట్టుబడుల సేకరణ, లాభనష్టాలు వంటి అంశాలన్నీ పొందుపరుస్తుంది. గ్లోబల్ ఏజెన్సీలతో సంప్రదింపులు, సదస్సులు, సమావేశాల నిర్వహణ తదితర పనులన్నీ చూసుకుంటుంది. ఇందుకే కన్సార్షియానికి రూ.141 కోట్లు కేటాయించాం. అంతకుమించి ఐదు పైసలు కూడా అదనంగా ఖర్చు చేయలేదు" అని వివరించారు. కన్సార్షియంలో ఉన్న కంపెనీలకు స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ (సర్దార్ వల్లభాయ్ పటేల్), సమతామూర్తి (ముచ్చింతల్) విగ్రహాలు నిర్మించిన అనుభవం ఉందని, బుర్జు ఖలీఫా నిర్మాణంలో భాగమైన సంస్థ కూడా భాగస్వామి అని చెప్పారు. కానీ, పాకిస్థాన్‌కు చెందిన కంపెనీ అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం కొందరు చేస్తున్నారని మండిపడ్డారు.

మూసీలో 3 నెలలు ఉండండి, అద్దె నేను కడతా

మూసీ ప్రక్షాళన ద్వారా ప్రజలకు మెరుగైన జీవితం అందించాలని తాము చూస్తుంటే కొందరు విష ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. "యూట్యూబ్‌లు పెట్టి విష ప్రచారం చేస్తే చాలు అధికారంలోకి వస్తామని ఒకాయనకు ఎవరో చెప్పారట. దాంతో మెదడంతా విషం నింపుకొని సుందరీకరణ అంటూ ప్రచారం చేస్తున్నారు. అధికారం కోల్పోయిన అసహనంతో మాట్లాడుతున్నారు. మేం చేస్తున్నది దుబాయ్‌లో నెత్తి మీద జుట్టు నాట్లేయించుకునే సుందరీకరణ కాదు. మూసీలో ఒక్క ఇంటిని కూడా కూల్చనీయమని, బుల్డోజర్లకు అడ్డం పడతమని కొందరు లీడర్లు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. అదే మూసీ రివర్ బెడ్‌లోని ఇళ్లలో నివాసం ఉండాలని వాళ్లను నేను కోరుతున్నాను. కేటీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు సవాల్ విసురుతున్నా. నిర్వాసితులు ఖాళీ చేసి పోయిన ఇళ్లు రెడీగా ఉన్నాయి. వాటిలో ఓ మూడు నెలలు ఉండండి. రెంట్ నేను కడతా. మీకు ఫుడ్ కూడా ఏర్పాటు చేస్తా. మీరు ఉండి మంచిగుందంటే అప్పుడు పేదలు కూడా వచ్చి ఉంటారు. అప్పుడు తేలుద్దాం" అంటూ సీఎం రేవంత్ సవాల్ విసిరారు. అక్కడ బాగుందని అప్పుడు వాళ్లు చెబితే ప్రాజెక్టును రద్దు చేస్తానని, ఇప్పటి వరకు అయిన ఖర్చును తానే భరిస్తానని అన్నారు.

అందరికీ నచ్చిన రీతిలో ప్యాకేజీ

మూసీలో ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా ప్రభుత్వం బలవంతంగా కూల్చలేదని, డబుల్ బెడ్‌రూం ఇల్లు తీసుకుని వెళ్లిన లబ్ధిదారులే స్వచ్ఛందంగా వాటిని ఖాళీ చేయడమే కాకుండా ఆ ఇళ్లను కూలగొట్టారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకూ ఒక్క ఇటుకను కూడా ప్రభుత్వం తీయలేదని, హైడ్రా అటువైపు కన్నెత్తి చూడలేదని వివరించారు. రివర్ బెడ్‌లో 1600, బఫర్ జోన్‌లో మరో 10 వేల ఇళ్లు ఉన్నాయి. అందరికీ నచ్చిన రీతిలో ప్యాకేజీ మాట్లాడి మెరుగైన జీవనం కల్పిస్తాం. పేదలకు కలిగే నష్టం, కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, వారిని అక్కున చేర్చుకుని అన్ని విధాలుగా ఆదుకుంటాం. శాశ్వత నిర్మాణాలు ఉన్న వారిలో ఎవరు ఎంత నష్టపోతున్నారనే దానిని అంచనా వేసి, వారిని సంప్రదించి, వివరాలను సేకరించి ఆ స్థాయిలోనే న్యాయం చేస్తాం. ఈ విషయంలో ప్రభుత్వం విచక్షణతో ఉంది. ఆదుకోవాలనే తాపత్రయం ఉంది" అని వివరించారు. మూసీ పునరుజ్జీవానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ క్రమంలో పేదలను ఆదుకోవడానికి సంప్రదింపులే మార్గమని, వాటిని ఎలా మొదలు పెట్టాలనే కార్యాచరణను ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, మజ్లిసతోపాటు మీడియా కూడా ఇవ్వాలని కోరారు. మూసీ పునరుజ్జీవంలో నష్టపోయేవారికి ఏ సాయం అందించాలనే దానిపై మీడియా కూడా నిజనిర్ధారణ కమిటీ వేసి, రిపోర్టు ఇచ్చినా స్వీకరిస్తామని అన్నారు. దీనిపై అపోహలు, అనవసరమైన వాదనలతో మరో విషయాన్ని ముడిపెట్టి గందరగోళానికి తెర లేపవద్దని విజ్ఞప్తి చేశారు. హైడ్రా పేరుతో భయపెడితే బెదరవద్దని, హైడ్రా దయ్యమో, ఫామ్‌హౌజ్‌లో పడుకున్న భూతమో కాదని చమత్కరించారు. అక్కడ ఆస్తులు, ఇళ్లు కోల్పోతున్న వారిలో కొంతమంది కోర్టుకెళ్లారని విలేకరులు ప్రస్తావించగా.. కోర్టుకెళ్లినా, వెళ్లకపోయినా.. వారు నష్టపోతున్న దాన్ని అంచనా వేసి, ఏవిధంగా ఆదుకోవాలన్న దానిపైనే కార్యాచరణ ఇవ్వాలని కోరుతున్నానని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు నష్టపోయిన వారికి రూ.10 వేలు పరిహారం ఇస్తామని ప్రకటించారని, అందులో పెద్ద స్కామ్ జరిగిందని, దానిపై విచారణకు సిద్ధమా అని బీఆర్ఎసకు సీఎంరేవంత్ సవాల్ విసిరారు. సిద్ధమని అంటే.. 48 గంటల్లోనే ఏసీబీకి ఆదేశాలు ఇస్తానని వ్యాఖ్యానించారు. కాగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మూసీ పునరుజ్జీవన కార్యక్రమం చేపట్టాలని కేసీఆర్ భావించారని, కానీ, మానవీయ కోణంలో ఆలోచించే ఆయన చేయలేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని విలేకరులు చెప్పగా.. వాళ్ల మానవత్వం, మానవీయ కోణం మల్లన్నసాగర్, ఏటిగడ్డ కిష్టాపూర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు నిర్మించిన ప్రాంతాలకు వెళ్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ఏ విషయంలోనూ బీఆర్ఎసతో తమకు పోలిక లేదని, ఒక మనిషి, ప్రభుత్వం ఎలా ఉండకూడదో, తక్కువ టైమ్‌లో ఎక్కువ దోపిడీ ఎలా చేస్తారనే దానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రోల్‌మోడల్ అని వ్యాఖ్యానించారు. వాళ్లు చేసినట్టు తాను చేయకపోతే తెలంగాణకు వెయ్యి రెట్లు మేలు చేసిన వాడినవుతానని అన్నారు. మూసీలో నిర్మాణాలు చేపట్టడంలేదని, గండిపేట నుంచి నల్గొండ వైపు వరకు ఎలివేటెడ్ కారిడార్లు, ఆపైన మెట్రో ఉండేలా, మూసీకి ఇరువైపులా ప్రయాణించేలా బ్రిడ్జిలు నిర్మిస్తామని స్పష్టతనిచ్చారు.

హరియాణా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

చండీగఢ్: హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరగనుంది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది.

కృష్ణా ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద

శ్రీశైలానికి 79 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నాగార్జున సాగర్‌కు 67 వేల క్యూసెక్కులు

గద్వాల/నాగార్జున సాగర్/మెండోర, అక్టోబరు 17 : కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న వర్షాల వల్ల కృష్ణా, తుంగభద్ర నదులకు స్వల్పంగా వరద ప్రవాహం కొనసాగుతోంది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు గురువారం 40 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 42 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయానికి 45 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 34,420 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు 51 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. గేట్ల ద్వారా 21,528 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,408 క్యూసెక్కులను వదులుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు 28 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా గేట్ల ద్వారా 14 వేల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 5 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 79,536 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67,776 క్యూసెక్కులను వదులుతున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 215 టీఎంసీలకు గాను 212.91 టీఎంసీల నీరు ఉంది. నాగార్జున సాగర్‌కు 67,637 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో (312 టీఎంసీలు) నాలుగు గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. సాగర్ నుంచి మొత్తం 78,997 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. నిజామాబాద్ జిల్లాలో గోదావరి నదిపై ఉన్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులోకి 18,826 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మూడు గేట్లు ఎత్తి.. 9,372 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి(80 టీఎంసీలు)లో నిండి ఉంది.

బీఆర్ఎస్ హయంలో నాసిరకం చీరలు ఇచ్చి.. మహిళల ఆత్మగౌరవాన్ని కించపర్చారు

గత ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బుకు పది రెట్ల ప్రయోజనాలు మహిళలకు కల్పిస్తున్నాం: సీతక్క

హైదరాబాద్, అక్టోబరు 17 : ప్రజా ప్రభుత్వంలో బతుకమ్మ చీరలను బంద్ పెట్టారన్న హరీశ్‌రావు వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నాసిరకం చీరలిచ్చి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బతుకమ్మ చీరలకు మించిన ఆర్థిక ప్రయోజనాలను మహిళలకు కల్పిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలకు ఏడాదికి పెట్టిన ఖర్చు రూ.300 కోట్లు మాత్రమేనని, దానికి పది రెట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం తమ ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఒక నెలకు అయ్యే ఖర్చే రూ.332 కోట్లు అని వివరించారు. మహిళల గౌరవాన్ని నిలబెడుతూ వారిని ఆర్థికంగా బలోపేతం చ్టేసందుకు చేయూత ఇస్తున్నామని తెలిపారు.

కలిసికట్టుగా వికసిత్ భారత్

సూచించారు. ఆర్థికంగా అగ్రభాగంలో ఉన్న 10 శాతం మంది .. అట్టడుగున ఉన్న 20 శాతం జనాభాకు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలన్నారు. ఈ విధానం ద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రైవేటు భాగస్వామ్యంతో...

ఓడరేవులు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ పార్కులు, అంతర్గత జల మార్గాలు, రైల్వేలు, ఫ్రైట్ కారిడార్లు, ఎక్స్‌ప్రెసవేలు మొదలైన రంగాల్లో ప్రైవేట్ రంగం భాగస్వామ్యంతో త్వరగా ఫలితాలు సాధించవచ్చునని చంద్రబాబు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా ఇంధన రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. తద్వారా చమురు దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరముండదని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులకు అందించాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 'డెమోగ్రఫిక్ మేనేజ్‌మెంట్'ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. డేటా అనలిటిక్స్, ఏఐ, రోబోటిక్స్ వాడకంతో రోగ నిర్ధారణ, ఆరోగ్య సేవల ఖర్చును భారీగా తగ్గించవచ్చన్నారు. ప్రజలు మరోసారి మోదీ నాయకత్వంపై విశ్వాసం ఉంచారనేందుకు హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. మహారాష్ట్ర, జార?ండ్‌లలోనూ ఎన్డీయే కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి దాకా మోదీ కీ ఓటమే లేదని అన్నారు.

మోదీ ప్రశంసలు...

చంద్రబాబు సూచనలు, ప్రతిపాదనలను పలువురు సీఎంలు, ప్రధాని మోదీ అభినందించారు. కొన్ని అంశాలను ఆ తర్వాత మోదీ చేసిన ప్రసంగంలో ప్రస్తావించారు. గతంలో కశ్మీర్‌లో జరిగిన ఎన్డీయే మీటింగ్‌లో తాను, చంద్రబాబు అప్పటి ప్రధాని వాజపేయికి చెప్పిన వివరాలను మోదీ గుర్తు చేశారు. సంస్కరణలతో పేదలకు లబ్ధి జరుగుతుందని... అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని నాడు తాము చెప్పామని మోదీ అన్నారు.

అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు హాజరుకానున్న మంత్రి నారా లోకేశ్

ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే ఐటీ సినర్జీ కాన్ఫరెన్స్ కు లోకేశ్ హాజరుకానున్నారు. అమెరికా పర్యటనకు మంత్రి లోకేశ్ వెంట ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ కూడా వెళుతున్నారు. లోకేశ్ బృందం ఏపీకి తిరిగొచ్చే వరకు ఏపీఈడీబీ సీఈవోగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు.

బోరుగడ్డ అనిల్‌కు ఈ నెల 29 వరకు రిమాండ్.. రాజమండ్రి జైలుకు తరలింపు

బోరుగడ్డ అనిల్ ను నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. అనిల్... తాను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడ్నని చెప్పుకునేవాడు. అతడి ఆఫీసులో టేబుల్ పై ఎంబీయే లండన్ అని నేమ్ ప్లేట్ కూడా ఉండేది. ముఖ్యంగా, జగన్ పేరు చెబుతూ దౌర్జన్యాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. జగన్ ను అన్నా అంటూ, తనది కూడా పులివెందుల అని చెప్పుకుంటూ గత ప్రభుత్వ హయాంలో బోరుగడ్డ అనిల్ ఓ వెలుగు వెలిగాడు. విపక్ష నేతలపై తీవ్ర పదజాలంతో దూషించడం, మహిళలు అని కూడా చూడకుండా అభ్యంతరకర భాషతో తిట్లకు దిగేవాడు. లోకేశ్, పవన్ కల్యాణ్ లపై అతడు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వైరల్ అయ్యాయి.

పోతిరెడ్డి పేటలో భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల వార్షికోత్సవ ఊరేగింపు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ తల్లి నాభి శిల భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా పోచమ్మ తల్లిని గ్రామ నలువీదులలో ఊరేగించి అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించినారు. ఇట్టి ఉత్సవ కార్యక్రమములో పాల్గొన్న గ్రామ బీసీ నాయకులు పెన్షనర్ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పట్నం నుండి పల్లె వరకు ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి పోతిరెడ్డి పేట పోచమ్మ తల్లిని అనునిత్యము దర్శించుకొని మొక్కులు చెల్లించి అమ్మవారి కృపకు పాత్రులవుతారని తెలియజేస్తూ అమ్మవారి దీవెనలు గ్రామ ప్రజలతో పాటు అందరూ కూడా పొందాలని ఆ పోచమ్మ తల్లి అందరిని ఆయురారోగ్యములతో సుఖశాంతులతో జీవించేటట్టుగా చూడాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరూ ఎల్లప్పుడూ ఆనందంతో జీవించాలని ఆకాంక్షించినారు .ఇక ముందు కూడా అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలను ఇంతకంటే ఘనంగా ఎల్లప్పుడూ నిర్వహించాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించినారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు,సందేల వెంకన్న ,రాజు కమిటీ చైర్మన్ మూలచంద్రశేఖర్ రెడ్డి ,మంతెన సురేందర్ ,డాక్టర్ మామిడి రమేష్ తో

పాటు కమిటీ సభ్యులు తంగేపల్లి సమ్మయ్య ,సందుపట్ల రాజేందర్, జూపాక కృష్ణమూర్తి, పైడిపల్లి శ్రీనివాస్, కొండూరి సమ్మయ్య బొల్లవేణి శంకర్, వెన్నంపల్లి నాగరాజు, గాజే పోచయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఉత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం గావించినారు

ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలు వెంటనే తెరవాలి

కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ప్రైవేట్ కళాశాలల డ్రామాలు

- ఎన్ ఎస్ యు ఐజిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలు వెంటనే తెరవాలని, విద్యార్థులు నష్టపోకుండా చూడాలని, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి బినామీలు వెంటనే మీ పద్ధతి, రాజకీయాలు మానుకోవాలని ఎన్ ఎస్ యు ఐజిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు అన్నారు. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రహదారి బంగ్లా వద్ద జరిగిన ఎన్ ఎస్ యు ఐనాయకుల అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క బంద్, రాస్తారోకో, నిరసన చేపట్టని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యలు నేడు పథకం ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని, గత ప్రభుత్వ బకాయిలను ఈ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని, 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమై ఎన్ని రోజులు అవుతుందని, గత సంవత్సరాల బకాయిలపై నేడు నిరసనలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని, కేవలం కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకే కుట్రలు ప్రారంభించారని, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు కేటీఆర్ దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆందోళనకు మద్దతు ఇవ్వాలని కోరడం వీరి కుట్రకు అదే నిదర్శనమని, విద్యార్థులు నష్టపోవాలనేదే ప్రైవేటు కళాశాల లక్ష్యమని, వాటి యజమానులు రాజకీయ నాయకులాగా, ప్రభుత్వ వ్యతిరేక శక్తుల్లాగా, కుట్ర దారులాగా మారిపోయారని, ప్రైవేట్ యాజమాన్యాలు వెంటనే రాజకీయాలు మానుకోవాలని, వీరి కళాశాలల నిర్వహణ, ఆడిట్, స్కాలర్షిప్ల వ్యవహారాలు, నిబంధనల నిర్వహణ, అడ్మిషన్ వ్యవహారాలు తదితరాలపై నిజనిర్ధారణ కమిటీ వేసి అన్ని కళాశాలను సందర్శించి పూర్తి నివేదిక రూపొందించి సంబంధిత అధికారులకు అందజేస్తామన్నారు. కళాశాల యాజమాన్యాల అక్రమాలు అవకతవకలపై పల్లా రాజేశ్వర్ రెడ్డి బినామీల ఆస్తులపై ఏసీబీ, ఐటి, విజిలెన్స్, ఈడి అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ హయాంలో విద్యావ్యవస్థ పూర్తిగా నాశనమైందని, బిఆర్ఎస్ నాయకులకు

యూనివర్సిటీలు కేటాయించడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను దారిలో పెట్టడానికి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ఇటీవలే విద్యా కమిషన్ను ఏర్పాటు చేయడం. దీనికి సమర్థవంతమైన ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి గారిని నియమించడమే నిదర్శనమని, ప్రతి నియోజకవర్గానికి ఒక సమీకృత గురుకుల విద్య కేంద్రాలను నియమించడానికి ఇటీవలే 25 నియోజకవర్గాలలో పైలట్ ప్రాజెక్టు కింద విద్యాలయాలు శంకుస్థాపన చేశారని, ప్రతి మండలానికి విద్యశాఖ పరిధిలో కోటి రూపాయలు కేటాయించి మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరిగిందని, వీటన్నిటిపై మరియు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ విద్యా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాల ద్వారా విద్యార్థులను వారి తల్లిదండ్రులను చైతన్యం చేస్తామని, నేటి నుండి ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యాలపై వారి రాజకీయ కార్యక్రమాల నిర్వహణపై, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల నిర్వహణపై పోరాటం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఎండీ. మసుద్, నాయకులు ఉగ్గి ప్రసాద్, తోటకూరి పరమేష్, జమ్ముల కుమార్, ఎండీ. అజార్, ఉపేందర్, అజయ్, హరికృష్ణ, సాయి, రోహిత్, సిద్దులు, తేజ, దినేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ రోజుకి చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలు కొనసాగుతున్న బంద్

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల నిరవధిక బంద్ నేటికీ నాలుగు రోజులు పూర్తి చేసుకున్నది అని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్లి వినాయక చౌరస్తా వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఈ క్రింది విధంగా వినతి పత్రం అందజేసినారు. గౌరవనీయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వ్రాయునది ఏమనగా మేము యాదాద్రి భువనగిరి చెందిన ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం మీతో బాధ్యతగా విన్నవించు కొంటున్నాము అని ప్రార్థన అని వేడుకున్నారు.గత మూడు సంవత్సరములుగా కళాశాలకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనములు ప్రభుత్వం నుండి పొందలేదు దీని కారణంగా కళాశాల నిర్వహణ కష్టతరంగా మరియు అధ్యాపకులు వేతనాలు కూడా చెల్లించుకోలేక అప్పుల బాధలను భరిస్తూ కళాశాల మూసివేత దిశగా మా యొక్క పరిస్థితి కల్పించ సాగాయి దీనితో మేము కళాశాల నిరవధిక బంద్ కు దిగవలసిన అవసరం ఏర్పడింది ఇకనైనా ప్రభుత్వం దీని యందు పరిశీలించి తగిన న్యాయం చేయాలని మీ ద్వారా కోరుకుంటున్నాము. అంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విన్నవించుకున్నారు. శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ యాకూబ్, జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి శ్రీ నవ భారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, స్టాన్ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రతినిధులు ప్రైవేట్ జూనియర్ కళాశాల

రాష్ట్ర సంయుక్త కార్యదర్శిసింగన బోయిన మల్లేశం, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ మధిర మల్లేశం, టైమ్స్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సోను ప్రిన్సిపల్ వెంకన్న, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్, వైస్ ప్రిన్సిపల్ మహేందర్, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ రామోజు రమేష్ వైస్ ప్రిన్సిపల్ శ్యామ్ కుమార్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చింతల శివ, భువనగిరి పట్టణ అధ్యక్షులు రాహుల్ వారి యొక్క మద్దతును ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యానికి తెలియజేశారు.

గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్

ఆధ్యాత్మిక గురువు, పరమ పూజ డాక్టర్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులను గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అందుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన స్వామీజీని రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సచ్చిదానంద స్వామి నుంచి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దత్తుని కృపతో ప్రపంచవ్యాప్తంగా హిందూ సంప్రదాయ విలువలను కాపాడేందుకు స్వచ్చిదానంద స్వామి ప్రత్యేకంగా కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ధర్మాన్ని కాపాడేందుకు స్వామీజీ నిత్యము ఉపదేశాలిస్తూ ముందుకు వెళ్లడం మనం పూర్వ జన్మలో చేసుకున్న సుకృతమని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలు, ఆనందోత్సవాలతో విలసిల్లాలని స్వామీజీ ప్రవచనలు అందించడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందించారని తెలిపారు. అదేవిధంగా ప్రజలంతా సన్మార్గంతో పాటు ఆధ్యాత్మిక చింతనతో పయనించాలని స్వామీజీ ప్రవచనాలు అందిస్తున్నారని చెప్పారు. స్వామి వారు ఆశీస్సులు అందించిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకోవడం ఎంతో అనుభూతిని కలిగించిందని తెలిపారు. స్వామి వారి ఆధ్యాత్మిక

ప్రవచనలు మానవాళికి అనుసరణీయమని, వారు సూచించిన మార్గంలో పయనించడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని రాజేందర్ రావు పేర్కొన్నారు.

శ్రీ వాల్మీకి జయంతి వేడుకలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ,అక్టోబర్,18(జనసముద్రం న్యూస్)

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టిఇప్పల పల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ హాజరై వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహించారు. అనంతరం రేణురెడ్డి,కృష్ణయ్య నూతనంగా ఏర్పాటు చేసిన భవాని రియల్ ఎస్టేట్స్ కార్యాలయాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప్ప సర్పంచ్ స్వామి,గ్రామ బీ.ఆర్.అధ్యక్షుడు. ఎదుల రాజు, నాయకులు మండల కృష్ణయ్య,రేణురెడ్డి,గుజ్జుల మహేష్, రాజేందర్ ,అశోక్ ,శ్రీను, మచ్చేంధర్, అనంత రాములు, రమేష్, అంజయ్య, రాజు, రమేష్ ,శేఖర్,జీవ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

జనసముద్రం జిల్లా ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి బీదర్ కుటుంబానికి చెందిన లతీఫ్ బీ ఇటీవల కాలంలో మరణించగా నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబ సభ్యులకు ఈరోజు బీ.ఆర్.ఎస్ జిల్లా నాయకులు డాఎఎ ర్యాకల శ్రీనివాస్ లతీఫ్ బీ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి తన తన వంతు చేతనైన సాయం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లీం నాయకులు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏటా దేశవ్యాప్తంగా పోలీసు జెండా దినోత్సవం

అక్టోబరు 21 మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 17:ప్రతి ఏటా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీసు పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్ లో పోలీసు పతాక దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల తరహాలోనే 2024 అక్టోబరు 21 నుండి పోలీసులు మరియు విద్యార్థులకు వివిధ సామాజిక అంశాల మీద ఆన్లైన్ వ్యాసరచన పోటీలు, పోలీసు సంబంధిత అంశాలతో షార్ట్ ఫిల్మ్ పోటీలు, ఆన్లైన్ ఫోటోగ్రఫీ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమీషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీసు సిబ్బంది, విద్యార్థులు మరియు పౌరులు చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. పోటీలకు సంబంధించిన వివరాలను రాచకొండ సోషల్ మీడియా అకౌంట్లలో అందుబాటులో ఉంచనున్నట్లు, ఎంట్రీలను పంపడానికి ఈ నెల 27 ఆఖరి తారీఖుగా పేర్కొన్నారు. ఈ పోలీసు పతాక దినోత్సవ సందర్భంగా అక్టోబరు 21 తేదీన అంబర్ పేట లో ప్రత్యేక మెగా రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 17:

శ్రీరాముని దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి అందించిన సంస్కృత ఆదికవి మహర్షి వాల్మీకి గారి జయంతి సందర్భంగా ఆ మహాపురుషుడిని స్మరించుకుంటూ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహర్షి వాల్మీకి గారి చిత్ర పటాన్ని పూలమాలలతో అలంకరించి శ్రీరాముని దివ్య చరిత్రను రామాయణ మహాకావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నతులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర మరియు పాల్గొన్నారు.

గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై సచివాలయం నుండి చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 17:

గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై సచివాలయం నుండి చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టి జి పి ఎస్ సి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు తన కార్యాలయం నుండి, సెక్రటేరియట్ నుండి పాల్గొన్న డీజీపీ జితేందర్. %u+రాజ% కార్యదర్శి నవీన్ నీకోలస్. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు,అధికారులు కర్ణన్, ముషరాఫ్ అలీ పాల్గొన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి 17,762 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాల్లో గుర్తించబడిన 27 పరీక్షా కేంద్రాలలో నియమించబడిన ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్ మెంటల్ అధికారులు, డిస్ట్రిక్ట్ అధికారులు, రూట్ ఆఫీసర్లందరికిఈ నెల 15 న సమావేశం ఏర్పాటు చేసి వారు నిర్వహించాల్సిన విధుల పట్ల సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టరు తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి అదనపు కలెక్టరు రాధికా గుప్తా, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు.

వారసత్వ హక్కులు లేని వారి నుంచి ఎలా కొంటారు

ప్రశ్నించిన యూసఫ్ బేగం వారసులు

తప్పుడు పత్రాల సృష్టించిన

మాజీ మున్సిపల్ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 17: వారసత్వ హక్కులు లేని వారి నుంచి భూములను ఎలా కొంటారో చెప్పాలని మల్కాజిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డిని యూసఫ్ బేగం వారసులు అత్తాపూర్ కు చెందిన హజీబేగం, మాజీద్ షరీఫ్ లు ప్రశ్నించారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ చైర్మన్ పేర్కొన్న మౌలాలి తిరుమలనగర్ లోని 398,399,409 సర్వే నంబర్లలో భూమిపై తాజ్ ఉన్నీసా బేగంకు 1966 లోనే హక్కులు కోల్పోయారని తెలిపారు. ఆమె వారసురాలైన కూతురు తహెర్ ఉన్నిసాబేగం తన తల్లి కంటే ముందే మరణించడం వల్ల ముస్లిం లా ప్రకారం తాజ్ ఉన్నిసా బేగం భూమిపై హక్కులు లేవన్నారు. తాజ్ ఉన్నిసా బేగం బతికి ఉన్నంత కాలం సదరు భూమిపై వచ్చే ఆదాయంలో కొంత డబ్బును జీవన భృతి కోసం పొందే విధంగా ఆమెకు, యూసఫ్ బేగం కు హైకోర్టు ద్వారా 211/1966 ప్రకారం రాజీ కుదిరిందని తెలిపారు. ఆమె మరణం అనంతరం ఆ హక్కుకు కూడా కోల్పోయారని వివరించారు. ఇది తెలియని మాజీ మున్సిపల్ చైర్మన్ తప్పుడు పత్రాలు సృష్టించి వారసత్వ హక్కులు లేని వారి నుంచి కొనుగోలు చేశానని చెబుతున్నట్లు తెలిపారు. నాడు రాజకీయ అండ దండలతో సూర్యనారాయణరెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి మా భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. మాకు వారసత్వంగా వచ్చిన మొత్తం 315 ఎకరాల్లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టా చేశామన్నారు. రైల్వే శాఖ భూసేకరణలో 69 ఎకరాలు పోతే నష్టపరిహారం తీసుకున్నట్లు తెలిపారు. మేము వారసులం కావటం వల్లే కేంద్ర ప్రభుత్వం మాకు నష్ట పరిహారం ఇచ్చిందన్నారు. ఈ భూమిని యూసఫ్ బేగం వారసులమైన మేము కె.చంద్రప్రకాష్ కు జీపీఏ చేశామన్నారు. సదరు సర్వే నంబరులలోని 19 ఎకరాలపై కన్నేసిన సూర్యనారాయణరెడ్డి దానిలోని 70 గజాల చొప్పున రెండు ఇళ్ల స్థలాలకు పన్ను కడుతూ భూమి మొత్తం పన్ను కడుతున్నట్లు అబద్ధాలు చెబుతున్నడన్నారు. నలుగురుకి ఆదర్శంగా ఉన్నాను అని చెప్పుకునే మాజీ చైర్మన్ ఇలాంటి తప్పుడు పనులు చేయటంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సహా చట్టం సామాన్యులకు ఒక వజ్రాయుధం.

సమాచార కమిషనర్లను నియమించాలి. -యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టిఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ స్వామిరెడ్డి.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జిల్లా హుజురాబాద్: సహా చట్టం సామాన్యులకు ఒక వజ్రాయుధం లాంటిదని, కనుక వెంటనే రాష్ట్రంలో సమాచార కమిషనర్లను నియమించాలనీ యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టిఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరి స్వామిరెడ్డి పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహా చట్టంను కాపాడవలసిన బాధ్యత మీడియా, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు యువతపై ఉన్నదని యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టిఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ స్వామి రెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12 అమలులోకి వచ్చిందనీ, ఈ చట్టం ఏర్పడి 19 సంవత్సరాలు ముగించుకొని 20 సంవత్సరాలలోకి అడుగు పెట్టిందన్నారు. ఈ చట్టం సామాన్యులకు ఒక వజ్రాయుధం అని, ఈ చట్టం ద్వారా అనేక అంశాలను తెచ్చిన ఘనత సహా చట్టం కార్యకర్తలదనీ గుర్తు చేశారు. అధికారులు చేసే పనులలో పారదర్శకత ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ఒక మైలురాళ్లుగా పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఎలా వినియోగించుకుంటున్నారో, అలానే సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ చట్టాన్ని చాలామంది అధికారులు నిర్లక్ష్యం చేయడం కాలయాపన చేయడం జరుగుతుందనీ ఆరోపించారు. ప్రైవేటు సంస్థలు ప్రభుత్వం ద్వారా ప్రత్యక్షంగానో, ప్రైవేటు గాను రాయితీలు పొందుతున్నప్పుడు సమాచారం ఇవ్వవలసిందే అని సెక్షన్ 2(జె)చెబుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం 30 రోజులలో సమాధానం ఇవ్వవలసి ఉంటుందనీ, ఇవ్వని ఎడల 19(1) మొదటి అప్పిలు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అప్పటికి సరైన సమాచారం ఇవ్వకపోతే 19(3) సమాచార కమిషన్ కు అప్పీలు చేయాలనీ, అప్పుడు సమాచార కమిషన్ ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి విచారిస్తుందన్నారు. ఇరువాదనలు విన్న తర్వాత సమాచారం సరియైనది కానప్పుడు, సమాచార అధికారికి ఒక రోజుకు 250 రూపాయల నుండి 25 వేల వరకు జరిమానా విధిస్తుందనీ స్వామి రెడ్డి చెప్పారు. నిర్లక్ష్యానికి గాను ఆ అధికారికి, సర్వీస్ బుక్ లో రీమార్క్ కు ఆదేశాలిస్తుందన్నారు. 30 రోజులలో సమాధానం ఇవ్వని ఎడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, సమాచార అధికారులపై కేస్ కూడా వేయవచ్చునని, ఐపీసీ సెక్షన్ ప్రకారం, వారిపై 166, 167, 220, 420, 406, 407, 408 మొదలగు సెక్షన్ల ప్రకారం శిక్షకు అర్హుడు అవుతాడన్నారు. సమాచార కమిషనర్ పని చేయనప్పుడు అప్పీల్దార్లు కోర్టుకు వెళ్ళవచ్చునని, సమాచార హక్కు చట్టంపై, కొందరు అధికారులు దుష్ప్రచారం చేస్తూ, ఈ సమాచారం నీకెందుకని, నీవు ఎవరు అని, దీనిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ సమాచార హక్కు చట్టం గురించి పదవ తరగతి పాఠ్యాంశంలో ఉన్న గత ప్రభుత్వం తొలగించిందనీ. ఈ చట్టంపై గత ప్రభుత్వానికి, చిన్న చూపు ఉందనీ. సరియైన సమయంలో సమాచారం ఇవ్వకుండా, కాలయాపన చేసిందన్నారు. ఈ ప్రభుత్వం సమాచార కమిషనర్లను నియమించి, సమాచార హక్కు చట్టాన్ని పదో తరగతి పాఠశాలలో చేర్పించాలని, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ నియోజకవర్గ కన్వీనర్ రావుల రాజేశం, ఆర్.టి.ఐ ప్రచార కార్యదర్శి తులసి రమణమూర్తి, గూడూరి చైతన్యరెడ్డి, కంకణాల జనార్దన్ రెడ్డి, చందుపట్ల జనార్ధన్, బండ లక్ష్మారెడ్డి, బెల్లీ సతీష్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మోర్తాల సమ్మయ్య, పసుల స్వామి, ఇల్లందుల సమ్మయ్య, గరవేణి క్రిస్టమస్, సంద్యాల వెంకన్న, మొలుగూరి మొగిలయ్య, పోలేపాక విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్

విద్యా నిధికి ధరఖాస్తుల గడువు పెంపు.

ఎస్సీ డీ డీ రవీందర్ రెడ్ జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: అక్టోబర్ 17 : జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థులు 2024-25వ విద్యా సంవత్సరంకు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అంబెడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా స్కాలర్ షిప్ కోసం ఈ - పాస్ (%వ-జూఘం%) లో ధరఖాస్తు గడువును ఈనెల 29 వరకు పొడగించినట్లు జిల్లా దళిత అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు 29-10-2024 వరకు ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా, ఇతర వివరములకు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయము, మంచిర్యాల లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

అతిథి అధ్యాపకులు రెగ్యులర్ అధ్యాపకులతో సమానం.

- అధ్యాపకుడు తిరుపతి

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:అక్టోబర్ 17:అతిథి అధ్యాపకులు రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా చూస్తామని ఎవరిని కించపరచ లేదు వచ్చిన వార్తలు అవాస్తవం దానిని పూర్తిగా ఖండిస్తున్నామని రెగ్యులర్ ఆర్థిక శాస్త్రం అధ్యాపకులు ఎం తిరుపతి అన్నారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ కి వినతిపత్రం ద్వారా అతిథి అధ్యాపకులు సతీష్ కుమార్ చేసిన ఆరోపణలో ఏ మాత్రం వాస్తవం లేదని దానిని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యాపకులు తిరుపతి మాట్లాడుతూ....వారిని దూషించినట్లుగా చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు అందరూ సమానమే మాకు ఏలాంటి భేదాభిప్రాయాలు లేవన్నారు. కానీ సతీష్ కుమార్ కావాలని కళాశాల కార్యక్రమాల నిర్వహణలో తరచుగా అడ్డంకులు, ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. సతీష్ కుమార్ చేసిన ఆరోపణలు ఎంత మాత్రం వాస్తవం లేదని,దీనిని మా రెగ్యులర్ అధ్యాపకులు, కాంట్రాక్టు అధ్యాపకులు తరఫున ఖండిస్తు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కి వినతిపత్రం అందజేస్తూ భవిష్యత్తులో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయకుండా కళాశాల అభివృద్ధికి ఆటంకం కలిగించకుండా చూడాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. మీడియాలో కూడా అవాస్తవాలను ప్రచారం చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

కోమట్లగూడెం కాళోజి

గ్రంథాలయంలో కోమురం భీమ్ వర్ధంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17 మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం గ్రామం లో లికోదండరామ సేవా కమిటీ చైర్మన్ సైప సురేష్కోదండరామ వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపనీ శ్రీకాంత్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ పల్లె సురేష్ ఆదేశాల మేరకు మన్యం వీరుడు గోండు బెబ్బులి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కోమురం భీమ్ 84వ వర్ధంతి సందర్శించుకుని గ్రంథాలయంలో కోమురం భీమ్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గంగారం మండలం తుడుందెబ్బ ఉపాధ్యక్షులు ఈసం నాగేశ్వరరావు గ్రంథాలయ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ప్రభాకర్ కోదండరామ వైద్య కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి సంతోష్ కోదండరామ సేవా కమిటీ డైరెక్టర్ మిత్రులు గోగ్గల దిలీప్ విరగని పవన్ కళ్యాణ్ జోగ శ్రావణ్ గోగ్గల సాయి కుమార్ మెడ రామ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ సీనియర్ నాయకులకు

నాయకురాళ్లకు అవకాశాలు కల్పించి బలోపేతం చేకూర్చండి

జన సముద్రం న్యూస్ (ఖానాపూర్ నియోజకవర్గం) అక్టోబర్ 17

ఖానాపూర్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులను గుర్తించి తగిన పదవులు ఇచ్చి బలోపేతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరారు గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం జీవనం గడిపిన సీనియర్ నాయకులు ఎంతో మంది ఉన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్తగా వచ్చిన కొందరు నాయకులు మాదే కాంగ్రెస్ పార్టీ అంటూ సీనియర్ నాయకులను చాటుమాటేయడం సరైనది నిర్ణయం కాదంటూ వారు కోరారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తలపెట్టిన ఇందిరమ్మ కమిటీలకు గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు అధికారం గౌరవం ఇవ్వండి కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలని ప్రయత్నాలు చేసిన వారంతా కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే కాంగ్రెస్ పార్టీలో చేరి ఫోటోలకు ఫోజు లిచ్చుకుంటూ మేమే కాంగ్రెస్ అని ప్రగల్ బాలు పలుకుచున్నారు కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారికి ఈ యొక్క బాధ్యతలు ఇవ్వాలని కోరుచున్నాము. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరడమైనది

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

జన సముద్రం న్యూస్ గాంధారి అక్టోబర్ 17

గాంధారి మండల కేంద్రానికి చెందిన వడ్డే శ్రీను %హా/శీ% పోచయ్య వయసు 70 సంవత్సరాలు నిన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో గాంధారి గ్రామానికి చెందిన కాటిపాకల లక్ష్మణ్ తో కలిసి నేరేల్ గ్రామ శివారులో గల చెరువు(కుంట)లో చేపలు, యేండ్రికాయలు పట్టడానికి వెళ్లి, అక్కడ వడ్డే శీను వల తీసుకొని చెరువులోకి దిగి వల చుట్టుకొని నీట మునిగి చనిపోయినాడు. మృతుని భార్య వడ్డే సాలవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు

మహర్షి వాల్మీకి గొప్ప కవి:కలెక్టర్ పమేలా సత్పతి.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 17)

హుజురాబాద్. మహర్షి వాల్మీకి గొప్ప కవి అని,తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.తొలుత జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ ...మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,ఒక కవిగా, తత్వవేత్తగా పెరుగడించారని,మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రవుల్ దేశాయ్,ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, డీఆర్డీఓ శ్రీధర్,అధికారులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి.

- బిజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 17) హుజురాబాద్. విద్యార్థులు గెలుపోటములతో సంబంధం లేకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో జిల్లా విద్యాశాఖ- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు.జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన 9 నుంచి 12 తరగతుల వరకు విద్యార్థులకు ఆరు అంశాల్లో(సంగీతం,వాయిద్య సంగీతం,నృత్యాలు,చిత్రలేఖనం, స్టోరీ టెల్లింగ్) పోటీలు నిర్వహించారు.వేడుకలకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు.తెలంగాణ సంస్కృతి ఎంతో ఆకట్టుకుంటుంద న్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థినుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రావు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలి

- ఉన్నచోటే ఉపాధి అవకాశాలను అన్వేషించాలి

- సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,అక్టోబర్,18(జనసముద్రం న్యూస్) యువత స్వయం ఉపాధితో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు ,వెల్దండ మండల కేంద్రంలోని %హా+% రేడియం వర్క్ డిజైనర్ షాపును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ మనం ఉన్నచోటే అనేక రకాల ఉపాధి అవకాశాలను అన్వేషించి మనం ఉపాధి పొందడమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే వ్యాపారాలను చేయడానికి యువత ముందుకు రావాలనిన్నారు, వెల్దండ మండల కేంద్రంలో మరిన్ని కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసే విధంగా యువత దృష్టి సాధించాలని సూచారు,ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,ప్రభాకర్, రామస్వామి, పెంటయ్య, కిష్టాలు, విష్ణు గౌడ్, మట్ట శివ తదితరులు పాల్గొన్నారు

మండలంలోవివిధ గ్రామాలలో

పైపులైను ఎలక్ట్రికల్ మరమ్మతులు శిక్షణ సమావేశం

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి మండలంలో గ్రామ మంచి నీటి సహాయకుల శిక్షణ లో భాగంగా ఈ రోజూ ఎలక్ట్రికల్ పంప్సెట్ మరమ్మతు , నిర్వహణ పై అవగాహన కల్పించడం జరిగింది ఈట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భువనగిరి ఎంపిడిఓ శ్రీనివాస్ , యం.పి.ఓ దినకర్ ,ఆర్ డబ్లు యస్ సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ గుండురావు ,సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ పి. ఆర్ రాకేశ్,ఫాల్కన్ కంపెనీ ప్రతినిధి ఫీరోజా?న్,టీ.ఓ. టీ బీరప్ప మరియు భువనగిరి మండల గ్రామపంచాయతీ సిబంది తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని సమ్మి గౌడ్ కి అందజేసిన కాట్రపల్లి యువత

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామం లో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను కాట్ర పల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం కమిటీ ద్వారా నాకు అందే విధంగా చూసిన జగన్మాతకు,కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత చీకటి ప్రశాంత్ గౌడ్,సురేష్ గౌడ్, సంతోష్ గౌడ్,ప్రణయ్, మహేష్,సందీప్, సాయికుమార్, రాజకుమార్, రాజేంద్ర చారి,స్రవంతి,వెంకటేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావారాలపై పోలీస్ దాడులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని మండలంలో గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో ఈరోజు తెల్లవారుజామున నుండి గుడుంబా తయారీ పై దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు మరియు కఠిన శిక్షల పైన అవగాహన కల్పిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు మరియు సిబ్బంది.ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 338 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 610 కేజీలు, 5840 లీటర్ల బెల్లం, చెక్కర పానకాన్ని ధ్వంసం చేసి 33 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్.ఐలు మరియు సిబ్బంది కలిపి 155 మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో గుడుంబా స్తావరాలపై అలుపెరగని యుద్ధం ప్రకటించామని,ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు. నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు.

అక్షర అగ్ని కణం షోయబుల్లాఖాన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17

మహబూబాబాద్ : పట్టణ పరిధిలో అమరుడు కలం వీరుడు.. అక్షర అగ్ని కణం జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ అన్ని టి యు డబ్ల్యూ జే 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ. అక్షరాన్ని అగ్ని కలం ల మార్చి రజాకర్ల రాక్షసత్వం పై నిజం నిర్భయంగా రాసిన జర్నలిస్టు ఖాన్ అన్నారు. 1948 ఆగస్టు 22న కాసిం రాజ్వి గుండాలు షోయబుల్లాఖాన్ కాల్చి చంపారన్నారు. కలంతో వీరోచిత పోరాటం నిర్వహించిన ఘనత షోయబుల్లాఖాన్ దక్కుతుందని, నేటి జర్నలిస్టులు ఆయనను ఆదర్శంగా తీసుకొని నిజాన్ని నిర్భయంగా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో 143 యూనియన్ జర్నలిస్ట్ నాయకులు యాకూబ్, రామకృష్ణారెడ్డి, లక్ష్మణ్, గౌస్ పాషా, కిరణ్ కుమార్, మనోహర్, సీతారాం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి.

- నివాళులు అర్పించిన అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 17)

హుజురాబాద్. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ,వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని వాల్మీకి రచించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,శ్రీధర్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17

మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని నెల్లికుదురు మండలం ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్నటువంటి భవనం నందు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతు.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ గారు అన్నారు..ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ పిలుపునిచ్చారు..దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ అన్నారు.. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ,జిల్లా నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్ పీ పీ లు, జడ్పిటిసిలు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు ప్రజా

ప్రతినిధులు, కార్యకర్తలు ,నెల్లికుదురు మండలం మహిళా నాయకులు, యూత్ నాయకులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా గ్యారీ షరీఫ్ ఉత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17

మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో గ్యారీ షరీఫ్ (జెండా పండుగ) ప్రతి ఏటా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్యారీ షరీఫ్ ఉత్సవాలను గురువారం గ్రామంలో సాయంత్రం గ్యారీ జెండాలను చేత పట్టుకొని డీజే. డప్పు సప్పులతో గ్రామ పుర వీధుల్లో గ్యారీ జెండాలను ఊరేగింపు చేసి గ్రామ శివారులో ఉన్న మహబూబ్ సుభాని ఖాదర్ బాబా దర్గాలకు గార్మి జండాలను తీసుకు వచ్చి ప్రతిష్టించారు. దర్గా వద్ద ప్రార్థనలు (ఫాతిహా) కార్యక్రమం నిర్వహించారు.అనంతరం 11వ ఖందిల్ ఉర్సు ఉత్సవాలుహజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 11వ ఉర్సు సందర్భంగా కందిల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ముస్లింలు జరుపుకుంటారు రాత్రి 8:30 కు గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి 11 వ చాదర్. సందల్. ఖందిల్. జెండాలను డీజేతో డ డప్పు సప్పులతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గ్రామ శివారులో ఉన్న ఉర్సు గుట్టపై మహబూబ్ సుభాని దర్గాలో చాదర్. సందల్. ఖందిల్ ను జెండాలను ఉర్సు గుట్ట వద్ద తీసుకువచ్చి ప్రతిష్టించారు.శుక్రవారం ఉర్సు ఉత్సవాలుశుక్రవారం రోజున హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు గ్రామంలో ఉన్న ఉర్సు గుట్టపై ముస్లింలు మహబూబ్ సుభాని దర్గా వద్ద సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు (ఫాతిహా) యాటపోతు కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకుంటారు.అన్నదానం కార్యక్రమం

ఉర్సు సందర్భంగా గౌసియా పాక్ దర్గా వద్ద ఉన్న జెండా గద్దె వద్ద ప్రార్థనలు (ఫాతిహ) కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఖందిల్ కమిటీ సభ్యులు షేక్ యూసుఫ్. షేక్ మస్తాన్. షేక్ మదర్. షేక్ మైబు. షేక్ లతీఫ్. షేక్ బాల్ సైద్. షేక్ ఖాదర్ బాబా. షేక్ జావిద్. షేక్ పాషా. షేక్ షరీఫ్. షేక్ నజీర్. షేక్ ఖాజా పాషా. షేక్ రహీం. షేక్ ఇమ్రాన్. షేక్ యాకుబ్ పాషా. సయ్యద్ సద్దాం. పాల్గొన్నారు.

కంగ్టి నూతన తహశీల్దార్ అబ్దుల్ నయీమ్ ఖాన్ నీ సన్మానం చేసిన టీ వై జె ఎఫ్ కమిటీ సభ్యులు:

కంగ్టి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్17

కంగ్టి మండల్ నూతన తహశీల్దార్ గా అబ్దుల్ నయీమ్ ఖాన్ మంగళ వారం నాడు కంగ్టి తహసిల్దార్ గా భాద్యతలు చేపట్టారు.విషయం తెలుసుకుని టీ వై జె ఎఫ్ కంగ్టి మండల శాఖ తరపున గురువారం రోజు కొత్త తహశీల్దార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానం చేసి స్వాగతం పలికారు.కొత్త తహశీల్దార్ మాట్లాడుతూ నేను కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అదేవిధంగా ప్రజావాణి లో వచ్చే దరఖాస్తుల పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానన్నారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి అర్హతలు కలిగి ఉన్న కుటుంబాలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ మండల అధ్యక్షులు షేక్ జలీల్, హెచ్.రాజు,ఎన్.ప్రకాశ్, జే.శంకర్, ఆర్.సంజీవ్, మోహిన్,హెచ్.సంజీవ్, సుతే మోహన్,వగ్గే.శిశిర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జాగృతి సేన జన్నారం మండల ప్రధాన కార్యదర్శి గా వేయి కండ్ల రవి చారి,

జనసముద్రం న్యూస్ (ఖానాపూర్ నియోజకవర్గం) అక్టోబర్ 17

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం లో వేయి కండ్ల రవి ని జన్నారం మండల బిసి జాగృతి సేన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది భారతదేశంలోని జాతీయ స్థాయి నాయకులు ఆర్ కృష్ణయ్య గార్ల మరియు తెలం గాణ రాష్ట్రంలోని బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అధ్యక్షులు ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర బీసీ జాగృతి సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్ అధ్యక్షతన బీసీల హక్కుల కోసం బీసీ వాదం బీసీల రాజ్యాధికారం వాటా 50% రిజర్వేషన్ పారిశ్రామికంగా విద్య అనేక విషయాలలో బీసీలకు కావాల్సిన వాటా గురించి బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో పని చేయడం కోసం వేయికండ్ల రవి చారి నీ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి మండలంలోని 29 గ్రామపంచాయతీలకు బిసి మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నామని మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్ తెలిపారు,,రవి మాట్లాడుతూ బీసీ సంఘ అభ్యున్నతి కోసం ప్రతి గ్రామానికి గ్రామ కమిటీ నిర్వహిస్తానని బీసీల హక్కులు సాధించుకోవడం కోసం తెలంగాణ బీసీ జాగృతి సేన సూచన మేరకు ముందుకు వెళ్తానని తెలిపారు,

జిల్లా రెవెన్యూ అధికారిగా వెంకటేశ్వర్లు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 17 అక్టోబర్ కరీంనగర్ జిల్లా నూతన రెవిన్యూ అధికారిగా బి. వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలను స్వీకరించారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాలో కరీంనగర్ జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించను న్నారు. ఈ మేరకు గురువారం ఆయన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరిం చారు. కార్యాలయ సిబ్బంది పూల మొక్కను అందజేసి, అభినందనలు స్వాగతించారు.

జిల్లా కలెక్టర్ కార్యలయం లో ఘనంగా జరిగిన వాల్మీకి జయంతి వేడుకలు.

జన సముద్రంఅక్టోబర్ 17బ్యూరోచీఫ్ టిజి%డ%ఎపి వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల సమర్పించారు. రామాయణాన్ని ప్రజలందరికీ తెలియజేసిన మహోన్నత శ్రీరామ భక్తుడు ఆదికవి గా ప్రసిద్ధి చెందిన మహనీయుడు వాల్మీకి అని భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ జితేష్. వి.పాటిల్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో వాల్మీకుల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రామాయణాన్ని ప్రజలందరికీ తెలియజేసిన రామాయణ సృష్టికర్త వాల్మీకి విగ్రహాన్ని దివ్య క్షేత్రమైన భద్రాచలంలో ఏర్పాటు చేయాలని కోరారు.వాల్మీకి జయంతి వేడుకలలో బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, వాల్మీకి జిల్లా అధ్యక్షులు వెంకన్న, వాల్మీకి సంఘం నేతలు నందకిషోర్, ఎం. శ్రీనివాస్, సతీష్, ఉలవల వెంకట్, రాములు, చెన్నారావు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నేలకొరిగిన ఇల్లుకు ఆర్థిక సహాయం అందించండి

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని తహసిల్దార్ కు వినతి

మావురపు కనకవ్వ సుందరగిరి,

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17: మండల పరిధిలోని సుందరగిరి గ్రామానికి చెందిన మావురపు కనుకవ్వఅనే మహిళ ఇల్లు భారీ వర్షాలకు నెలకొరిగింది దీనితో వారి కుటుంబం వీధిన పడ్డది నిరుపేద రాలైన మొరపు కనకవ్వ ఆర్థిక సహాయం కోసం తహశీల్దార్ కి వినతిపత్రం సోమవారం అందజేశారు అలాగే ఇల్లు నిర్మించుకుని స్తోమత లేనందున ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కి సహకరించవలసిందిగా సంబంధిత తహసిల్దార్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు,

ముగిసిన క్రికెట్ టోర్నీ

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా.

మండల పరిధి శాలిపేట్ గ్రామంలో ఉప్పరి గణేష్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 10వ తేదీన అతని కుటుంబ సభ్యులు ప్రారంభించరు.మొత్తం 22జట్లు తలపడగా చిటోజీపల్లి.శాలిపెట్ గ్రామాలు ఫైనల్ కు చేరుకున్నాయి.గురువారం ఫైనల్ ఆటలో గెలిచిన శాలిపేట్ జట్టుకు రూ.10000వేల నగదు శాలిపేట్ మాజీ సర్పంచ్ పోచయ్య చేతులమీదుగా అందజేశారు. రన్నర్ గా నిలిచిన జట్టుకు రూ.5000 వేల నగదును నిర్వాహకులు అందించారు.కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా పోటు మల్లారెడ్డి నియామకం

రెడ్డిల హక్కుల సాధనకు కృషి చేస్తా.

ధన్యవాదాలు తెలియజేసిన పోటు మల్లారెడ్డి.

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17:కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక సమావేశంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డిని నియమిస్తూ రెడ్డి సంఘాల జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని పోటు మల్లారెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పోటు మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని,రెడ్డి సంఘాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని మల్లారెడ్డి తెలిపారు.రానున్న కాలంలో రెడ్ల కష్టాలలో,ఆపదలో పాలుపంచుకుంటానని పోటు మల్లారెడ్డి చెప్పారు.రెడ్డి సంఘం సభ్యులు సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తానని చెప్పారు.తన నియామకానికి కృషి చేసిన సంఘం పెద్దలకు మల్లారెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,సంజీవరెడ్డి,పన్యాల వాసుదేవారెడ్డి,జంగా రాజిరెడ్డి సంధి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనప్రజాసంఘాల నాయకులు.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్17:

సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి ప్రమాణ స్వీకారోత్సవానికి హుస్నాబాద్ నియోజకవర్గ దళిత సంఘం,ప్రజా సంఘం నాయకులు హాజరైనారు.ఈ సందర్భంగా కేడం లింగమూర్తికి పుష్ప గుచ్చుము అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేడం లింగమూర్తిని జిల్లాలోని గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య,ప్రొఫెసర్ వీరన్న నాయక్,హుస్నాబాద్ ఎంఆర్పిఎస్ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,జెఏసి నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి,డాక్టర్ ఎదులపురం తిరుపతి,కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో జనవరిలో కొత్త పింఛన్లు

ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్, అక్టోబర్ 17. ఏపీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో కొత్త పింఛన్లు మంజూరు చేయనుంది. కొత్త పింఛన్ల ఎంపికకు నవంబర్ నెలలో దరఖాస్తులు స్వీకరించనున్నారు.అదే నెలలో పింఛన్ల తనిఖీ చేపడతారు. అనర్హులకు నోటీసులిచ్చి పింఛన్లు తొలగించేందుకు 45రోజుల సమయం తీసుకుంటారు. మొత్తంగా డిసెంబర్ నెలాఖరు నాటికి కొత్తపింఛన్ల లబ్ధిదారుల ఎంపిక, ప్రస్తుత పింఛన్లలో అనర్హుల ఏరివేత పూర్తి చేయనున్నట్టు తెలిసింది.

జన్నారం మండల పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ 84వ వర్ధంతి నిర్వహించారు

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17

జన్నారం:జల్ జంగల్ జమీన్ పోరాటం చేసిన ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ 84వ వర్ధంతిని జన్నారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంధన్ పెల్లి చౌరస్తా లో ఉన్న కొమురం భీం విగ్రహం వద్ద కాంగ్రెస్ పట్టణ మండల నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఆదివాసి ముద్దుబిడ్డ గొప్ప పోరాట యోధుడు అని జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొమరం భీమ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జన్నారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దుమ్మాల రమేష్ పొనకల్ సొసైటీ చైర్మన్ అల్లం రవి మాజీ చైర్మన్ ముత్యం సతీష్ సీనియర్ నాయకులు ఈషాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్యా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అల్లం వెంకట రాజం కస్తూరి భూమన్న లక్ష్మి నారాయణ యువజన నాయకులు తుమ్మల ప్రవీణ్ కనగంటి రాజన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధే మా నినాదం - చమర్తి

చంద్రన్న,లోకేష్,పవన్న సారథ్యంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం .

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట మండలం/పార్లమెంట్ క్యాంపు కార్యాలయం. రాజంపేటలిజనసముద్రం న్యూస్ అభివృద్ధే మా నినాదంగా చంద్రన్న సారథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుందని,ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతి వ్యక్తికి భరోసా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అందులో భాగస్వామ్యులవుతున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.లి గురువారం నాడు రాజంపేట మండలం హత్యరాల గ్రామంలో 1,52,00000 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గారు మాట్లాడుతూ ఎంతో పేరు పొందిన హత్యరాల త్రేతేశ్వర స్వామి సన్నిధి నందు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని,స్వామి కృపతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందేల శక్తి వంచన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అభివృద్ధి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ప్రతి ఒక్కరురాష్ట్ర ప్రభుత్వానికి పండగ నిలవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.లిఅంతకుముందు హత్యరాల ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం స్వాగతం పలికారు అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.లిఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.లిఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పంచాయతీరాజ్ ఈ.ఈ రామచంద్ర నాయక్, ముజీబ్ బ్ భాష,శ్రీనివాసరావు, రమణ, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,సచివాలయ సిబ్బంది నాగలక్ష్మి,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు,సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,భాకరాపేట సర్పంచ్ ప్రతాప్,రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, దగ్గుపాటి రవి,సర్పంచ్ కోటయ్య నాయుడు, హత్యరాల మాజీ చైర్మన్లు శంకర్ రాజు,కోవూరు వెంకటేశ్వర్ల నాయుడు, పూల బాలాజీ,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు ,జీ.వి సుబ్బరాజు ,తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు వాణి శంకర్, నాయకులు కడప రాంప్రసాద్, మోహన్,కృష్ణా రోహిత్,చంద్రశేఖర్, సుబ్బయ్య జివి రమణ నన్నయనాయుడు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో పాల్గొన్న మండిపల్లి రాహుల్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17

రామాయణాన్ని లోకానికి పరిచయం చేసినది వాల్మీకి మహర్షి అని రామాయణ మహా కావ్యం ద్వారా సీతా రాముల అన్యోన్య దాంపత్యం, పితృ వాక్య పరిపాలన, అన్నదమ్ముల అనుబంధం ఒక రాజు రాజ్యాన్ని ఎలా పరిపాలించాలి ఇలాంటి ఎన్నో విషయాలు ప్రజలకు రామాయణం ఆదర్శప్రాయమని మండిపల్లి రాహుల్ రెడ్డి తెలియజేశాడు వాల్మీకి జీవితం పేదరికంలో పుట్టి ఎన్నో కష్టాలు అనుభవించి దొంగతనాలు చేసుకుంటూ జీవనం సాగించే ఆయన తర్వాత రోజుల్లో రామాయణాన్ని రాయడం అనేది సామాన్యమైన విషయం కాదని తెలియజేశాడు మనం కూడా యుక్త వయసులో తప్పిదాలు చేసినప్పటికీ ఆ తప్పులు ఒప్పులుగా మార్చుకొని సమాజానికి సేవ చేయడం, దానగుణం కలిగి ఉండడం, ఇలాంటివి చేస్తూ ఉండాలని తెలియజేశాడు వాల్మీకి జయంతి ని ఈ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరుపుతూ నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశాడు . వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలుతో, ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారన్నారు అక్కడికి వచ్చిన వారికి అందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం ముగించుకుని వెళ్లేదారిలో ప్రమాదవశాత్తు చెయ్యి విరిగిన టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాధుని పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నాడు ఈ కార్యక్రమంలో బిజెపి కృష్ణ, శ్రీ కళ్యాణం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కడియాల వెంకట సూర్యప్రసాద్.కావలి ఆంజనేయులు, గంట వెంకట కృష్ణయ్య,రెడ్డన్న, అపుస్ జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, బిజెపి కృష్ణయ్య టిడిపి యువ నేస్తం సికేపల్లి నాయకులు టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్ అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మద్దిరేవుల ఆంజనేయులు అనంతపురం ఈడిగపల్లి నాయకులు. ధనుంజయ. పాత్రికేయులు. కార్యకర్తలు పాల్గొన్నారు

పల్లె పండుగ వారోత్సవాలు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకుడు మదన్మోహన్ ఆధ్వర్యంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎమ్మార్వో పి లక్ష్మీ ప్రసన్న ఎండిఓ జి రెడ్డయ్య యస్ సుబ్రహ్మణ్యం ఉపాధి జే ఈ వెంకటపతి భూమి పూజ చేయడం జరిగినది లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం .పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మార్వో తెలియజేశారు దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు.ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర గురు స్వామి , ప్రతాప్ రెడ్డి,ఆదిమూలం వేమయ్య, కావాలి ఆంజనేయులు, వెంకట కృష్ణ, చెల్లు శ్రీనివాస్ యాదవ్(కువైట్) శివశంకర్, ఆదిమూలం రెడ్డి శేఖర్, దండే రామచంద్ర, కుర్ర సునీల్, గిరి, శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆంజనేయులు నాయక్, పంచాయతీ సెక్రటరీ మధుసూదన్, నాగరాజు, రెడ్డి ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం అమ్మకాలు జరగాలి

- అధిక ధరలకు విక్రయించిన వారి షాపులును అడ్డుకుంటాం : జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా.రామాంజనేయులు

జనసముద్రంన్యూస్ అక్టోబర్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల , కారంపూడి.

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మద్యం షాపులలో లాటరీలు పొందినవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే మద్యం విక్రయాలు జరగాలని, అని మీడియా మిత్రులకు తెలియజేశారు. రామాంజనేయులు మాట్లాడుతూ మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే,నాణ్యమైన మద్యం విక్రయాలు జరగాలని ఇందులో ఎటువంటి అవకతవకలు జరిగినా అట్టి షాపులను అడ్డుకుంటాం అని మీడియా మిత్రులకు తెలియజేశారు.

పామిడి నూతన హౌసింగ్ ఏఈ ని కలిసిన జనసైనికులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17 (పామిడి)

పామిడి పట్టడానికి వచ్చినటు వంటి నూతన హౌసింగ్ ఏఈ ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. పామిడి పట్టణంలో ఉన్న వివిధ సమస్యలపై హౌసింగ్ ఏఈ కి తెలియజేశారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో టిట్కో ఇల్లు పెండింగ్ ఉండడంతో శాంక్షన్ అయిన ఇల్లులు పెండింగ్ ఉండడంతో పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఇల్లు స్థలాలు లేని వారినీ గుర్తించి త్వరలో వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కె. సూర్యనారాయణ, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, వీర ప్రతాప్, నాగేంద్ర, సూర్య, శరత్, బాబు, అంజి, తదితరులు కలిశారు.

శ్రీరాంపురం తండా లో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన దేశావత్ మల్లయ్య నాయక్

జనసముద్రంన్యూస్,అక్టోబర్17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి.

మండలంలోని శ్రీరాంపురం తండా లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ల నిర్మాణానికి వెల్దుర్తి మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేశావత్ మల్లయ్య నాయక్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలోని రహదారులకు మహర్దశ వచ్చిందన్నారు. కోట్ల రూపాయలతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రహదారుల (సీసీ రోడ్ల)ను నిర్మిస్తుందన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేశావత్ మల్లయ్య నాయక్, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, వి.రామకృష్ణ , పి.అంజి , డి.నాగ మల్లయ్య , డి.బ్రహ్మం , డి.అంజి , డి.శ్రీశైలం , ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్కే సయ్యద్ జానీ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రీరాంపురం తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకల కార్యక్రమం

అగలి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17,
అగలి మండల కేంద్రంలో ఉన్న వాల్మీకి కులస్తులు మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు , వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మంజునాథ్ అంతరాష్ట్ర కోఆర్డినేటర్ శివ , రమేష్, రాజు ,గిరీష్ లింగప్ప ఓబన్న మాజీ సర్పంచ్ శివలింగప్ప గంటా నాగరాజు ఎన్ జెర్రీ దినేష్, కాటరాజు కృష్ణ నవీన్ కరియన్న జగదీష్ కాంతరాజు శ్రీనివాస్ శివన్న రాము మంజు ఉమేష్ మహేష్ తదితరులు అగలి మండల వాల్మీకి సోదరులు పాల్గొని విజయవంతం చేశారు, అగలి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వాల్మీకి జయంతి వేడుకలను అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు , సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు,

వైసీపీ పార్టీ కి రాజీనామా చేసి, తెదేపా లో చేరిన 60 కుటుంబాలు.

మడకశిర ఇంచార్జీ,జనసముద్రం న్యూస్అక్టోబర్ 17,
ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఎమ్మెల్యే ఎం, ఎస్, రాజు ,మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో మడకశిర పట్టణ వైసిపి పార్టీకి చెందిన ,ఎస్.కె రాజేష్ మేస్త్రి తలారి ఈశ్వరప్ప ఆధ్వర్యంలో టిపి నాగేంద్ర, రాము, కె జగన్, ఏ కార్తిక్, వై జగన్, కే నరేంద్ర కుమార్, సాయి కిషోర్, హేమంత్ కుమార్, మారుతి, మెట్ట బండప్ప, జయరామప్ప, అభి, నాగరాజు, అశోక్,అరుణ, లావణ్య, గిరిజ, వనజ, లక్ష్మీదేవమ్మ, అశ్వత్తమ్మ, గంగమ్మ, బ్రహ్మచారి,రాము, నాగరాజు, నంజండప్ప,భాగ్యమ్మ, హరి రెడ్డి, 60 కుటుంబాలు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ నందు పసుపు కండువా కప్పుకొని టిడిపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాశంకర్, తెలుగు యువత తిమ్మరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రఘురామ్ నాయకులు పాల్గొన్నారు.

జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు

మడకశిర ఇంచార్జ్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17,
అగలి మండల జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ కుమార్ స్వామి, కోడి పల్లి రమేష్ మాజీ ఎంపీపీ నరసింహప్ప తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు మరియు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు,

పొలాలల్లో చిరుత పులి భయాందోళనలో ప్రజలు

లక్కిరెడ్డిపల్లిరిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ జ్యోతి న్యూస్17
రాయచోటి వేంపల్లి రోడ్డు కు సమీపన మ్మద్దిరేవుల బ్రిడ్జి పరిశారాల ప్రాంతాల్లో అకస్మాత్తుగా అశోక్ రాజు అనే రైతుకు చిరుత కనిపించడంతో ఆయన చరవాణి ద్వారా వీడియోలు తీసి చుట్టుపక్కల గ్రామప్రజలందరికి తెలియ జేయడం తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ గొర్రెల కాపర్లు రాత్రి సమయాలలో పొలాల దగ్గరికి వెళ్లే రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఆ చిరుత పులి ఏ ఊరు వద్ద ఉందో, ఏ పొలాలలో ఉందో అనే భయం ప్రజలను వెంటాడుతుంది
ఫారెస్ట్ అధికారులు తొందరగా ఆ చిరుత పులి ఆచూకీ కనుగొనాలని ప్రజల ఆశిస్తున్నారు

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రాజంపేట జనసముద్రం న్యూస్ అక్టోబరు,17
రాజంపేట పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద వాల్మీకి జయంతి వేడుకలు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నల్లబోతుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వాల్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.ముందుగా మహర్షి వాల్మీకి మహర్షికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు , పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ శ్రీ రాముడి వాల్మీకి రామాయణమే ప్రధాన ప్రమానుముగా సర్వత్రా అంగీకరింప బడుతుందన్నారు.
ఆది కవి వాల్మీకి ప్రార్థన సాంప్రదాయంగా చాల మంది కవులు స్మరిస్తారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి , వైస్ చైర్మన్ మర్రి రవి ,గోవిందు బాలకృష్ణ , రాంనగర్ కృష్ణ రావు యాదవ్ , శ్రీనివాసు యాదవ్ ,వాల్మీకి సంఘం నాయకులు శ్రీహరి ,నాగరాజ ,
గణేష్ , నరసింహ , మణి , రమేష్ , కాశీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివాహ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

లక్కీరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
మండలం,లోని కుర్నూతల గ్రామం, దిగువ వడ్డేపల్లి కు చెందిన ఉప్పు శ్రీను కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన లక్కీరెడ్డి పల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ రమణ,కొండారెడ్డి, పొట్టి సుబ్బరెడ్డి , రాజారెడ్డి, రంగారెడ్డి, ధర్మరెడ్డి, మాట్లి రెడ్డయ్య, వేముల సుబ్బారామ, వి.రఘురామ తదితరులు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జీలుగుమిల్లి మండలంలో 6 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది
భూమి పూజ కార్యక్రమం లో చిర్రీ బాలరాజు
జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లి పంచాయితీ రామన్నపాలెం,చంద్రమ్మ కాలనీ మరియు
–తాటియాకులగూడెం పంచాయతీలలో గ్రామస్తులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు..
పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా గ్రామాల్లో సిసి రోడ్లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.
– రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో ఒకేసారి రికార్డ్ స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు..
– ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ కూటమి మండల అధ్యక్షులు,మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

ఖుషి వైన్స్ ను ప్రారంభించిన మండిపల్లి రాహుల్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
లక్కిరెడ్డిపల్లి లో ఖుషి వెన్సు ను మండిపల్లి రాహుల్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం నాణ్యమైన మద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని అలాగే వైన్ షాప్ యజమానులకు వ్యాపార అభివృద్ధి జరగాలని అన్నారు.మండిపల్లి రాహుల్ రెడ్డి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకుకల్తీ మద్యం ప్రభుత్వం అధిక ధరలకు అందించి ప్రజల ప్రాణాలతోచెలగాటమాడాలన్నారు.
ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు గారి ఇచ్చిన హామీలుకు అనుకూలంగా ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మధ్యాన్ని తక్కువ ధరకు అందించి అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో మండిపల్లె అభిమానులు, లక్కిరెడ్డిపల్లిమండలనాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..
రాహుల్ రెడ్డికి అల్పాహారాన్ని ఏర్పాటుచేసిన ఆదిమూలం రామచంద్ర యాదవ్ ఖుషివైన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముగిసిన అనంతరం మరి చెట్టు వద్ద తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర యాదవ్ నివాసం నందు ఏర్పాటు చేసినటువంటిఅల్పాహారవిందుకార్యక్రమంలోమండి పల్లి రాహుల్ రెడ్డి ఆయన అనుచరులు పాల్గొన్నారు
ఈ కార్యక్రమలలో గురుస్వామి వెంకటేశ్వర్లు ఆదిమూలం రామచంద్ర, కావలి ఆంజనేయులు,, ఆదిమూలం రెడ్డి శేఖర్, ఆదిమూలం, యామయ్య, గంటా వెంకటకృష్ణ, సునీల్, ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

కొండ వాలు ప్రాంతాల్లో పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు

- శివలింగ పురం,నీలకంఠ నగర్ ప్రాంతంలో గంకల ప్రత్యేక పర్యటన
- అకాల వర్షాలపై వార్డులో ప్రమాద స్థాయిపై ఉన్నత అధికారులతో గంకల సమీక్షా
-వార్డులో బీజేపీ సభ్యత్వ నమోదు పరిశీలన

జనసముద్రం న్యూస్,
కంచరపాలెం,విశాఖపట్నం,అక్టోబర్17
గత రెండు రోజులు నుంచి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలు పట్ల గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డు పరిధిలో గల కొండ వాలు ప్రాంతం శివలింగ పురం,నీలకంఠ నగర్ ప్రాంతంలో అకాల వర్షం పట్ల 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు గురువారం నాడు పర్యటన చేసి ప్రజల యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అకాల వర్షాలకు కొండ ప్రాంతం ఆనుకొని ఉన్న ఇండ్లను నేరుగా వెళ్లి గమనించి సమస్యలపై సమీక్షా నిర్వహించి అధికారులతో మాట్లాడి పలు సమస్యలు పరిష్కారం చూపమని అన్నారు.ఈ సందర్భంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పై లోతట్టు ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం అధికమైందనీ వీటి వలన స్థానికులు సమాచారం మేరకు వార్డులో పలు ప్రాంతాలు పర్యవేక్షణ చేశారు.వార్డులో ఇటీవల నిర్మాణం చేసిన కాలువలు,రోడ్లు,మెట్లు పని తీరు పరిశీలించారు.
ఇందులో భాగంగా వార్డులో బీజేపీ సభ్యత్వ నమోదు పరిశీలన చేసారు.ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ 48వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని,వార్డు అభివృద్ధి కోసం జీవీఎంసీ కౌన్సిల్ లో వార్డు కార్పొరేటర్ గా పోరుబాట చేస్తూ వార్డు అభివృద్ధికి నిధులు తేవడం జరుగుతుందని,ఇందులో భాగంగా వార్డులో అకాల వర్షాలు పట్ల పర్యటన చేయడం జరిగిందని వార్డులో త్వరలో అవసరమైన చోట రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తామని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు.బీజేపీ సభ్యత్వ నమోదుతో దేశానికీ మనం కీలకమైన పార్టీగా మారుతామని అన్నారు.వార్డులో నిరంతరం పర్యటన చేస్తూ అధికారులతో సంప్రదించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న గంకల కవిత అప్పారావు వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల శివలింగ పురం,నీలకంఠ నగర్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

యడవల్లి రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తాం : బిఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు

జనసముద్రంన్యూస్, అక్టోబర్17,
పల్నాడు జిల్లా, చిలకలూరిపేట.
బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి ఆదేశాల మేరకు గురువారం చిలకలూరిపేట తహసిల్దార్ కార్యాలయంఎదురుధర్నాకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వివరాల్లోకి వెళితే... చిలకలూరిపేట మండలంలోని ఎడవల్లి గ్రామంలోని బహుజన రైతుల భూములను అన్యాయంగా కాజేయాలని చూస్తున్న ప్రభుత్వాలకు ఎడవల్లి ప్రజలు బుద్ధి చెప్పాలని జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు తెలిపారు.
యడవల్లి రైతులను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వాలు మూకుమ్మడిగా మోసాలు చేస్తూ న్యాయంగా వారికి దక్కవలసిన భూములను వారికి ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరాగమనం అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చెస్తామని తెలిపారు.

ఏపీ స్టేట్ పెన్షన్ అసోసియేషన్ భవనం లో జరిగిన ఎంసీపిఐయు పార్టీ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ (మాజీ ఎమ్మెల్యే)16వ వర్ధంతి

జనసముద్రంన్యూస్, అక్టోబర్17,
పల్నాడు జిల్లా, మాచర్ల.
ఏపీ స్టేట్ పెన్షన్ అసోసియేషన్ భవన్ నందు ఎంసిపిఐయు ఏఐకెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంసీపిఐయు పార్టీ అధ్యక్షుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్16వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు తుమాటి మణికంఠేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం, ముక్తి కోసం నిరంతరం పోరాటం చేసిన మహానీయుడు అని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమర్ జీవి అని అన్నారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి మాట్లాడుతూ కామ్రేడ్ మద్ది కాయ లఓంకార్ 1984వ సంవత్సరంలో 'ఎంసిపిఐ యు' పార్టీని స్థాపించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఏకం చేసి భూస్వాములు పెత్తనం దారి వ్యవస్థను తిరగబడి భూ పోరాటం కోసం అనంతరం పోరాటం చేసిన మహా యోధుడు ఎమ్మెల్యేగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి కనీసం సొంత ఇల్లు కూడా లేని వ్యక్తిగా ఉన్నాడు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమ పోరాటంలో ఆదివాసీలతో మమేకమై నిర్వహించిన పాత్ర ఎంతో ఉందని అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం అంబేద్కర్ ఆలోచన విధానంతో హక్కులు రిజర్వేషన్ల గురించి చెప్పిన మహావ్యక్తి అని అన్నారు. డప్పు మరియు జానపద సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాం మాట్లాడుతూ భూమికోసం తన జీవితాన్ని నిరంతరం పోరాటం చేసిన మహా వ్యక్తి. ఇలాంటి మహానుభావుల కార్యక్రమం జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు . మాచర్ల, గురజాల డివిజన్ బీఎస్పీ అధ్యక్షుడు గురజాల అప్పారావు మాట్లాడుతూ భూ పోరాటాల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా మనిషి. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కామ్రేడ్ మద్దికాల ఓంకార్ భూమి కోసం ఎన్నో భూ పోరాటాలు చేసి ఎస్సీ ,ఎస్టీ, ఆదివాసీలను ఏకం చేసిన మహా వ్యక్తి అని అన్నారు. జేబీపి పార్టీ జాతీయ అధ్యక్షులు జెట్టిపాలెం వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం బాబా స్వామి అంబేద్కర్ ఆలోచన విధానంతో కామ్రేడ్ మది కాయల ఓంకార్. భూమి కోసం ఎంతో పోరాటం చేసిన మహనీయుడు అని అన్నారు. డి.చంద్రకళ మహిళా సంఘం డివిజన్ నాయకురాల్లు కడియం శారమ్మ, రాయపాటి జయమ్మ , కడియం సత్తమ్మ, మాంగోబాయి, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు కొరదల జ్యోతి, ఖమ్మంపాడు దానము, గేల్లపోగు దేవదాసు, మాగులూరి సురేష్ , జమ్మలమడక దానయ్య, రాయపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణ పొందే వారికి ఉచితంగా కుట్టు మిషన్లు

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం చెన్నై బిహైదరాబాద్ , జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లి కెనరా బ్యాంక్ సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ వారి అనుబంధంతో మహిళా శక్తి జాతీయ సేవా ట్రస్ట్, ఉమెన్స్ త్రైవ్ ఏ.పీ సే వా ట్రస్ట్, ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్, ఏపీ పి టి డి డి ఇ ఏ వారి అనుబంధంతో మహిళలకు టైలరింగ్ నందు ట్రైనింగ్ ఇచ్చి ట్రైనింగ్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా టైలరింగ్ మిషన్లు అందిస్తున్నట్లు ఉమ్మడి ట్రస్టుల బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. కుట్టు శిక్షణ పైన ఆసక్తి ఉన్న మహిళలు అక్టోబర్ నెల 23 నుండి అక్టోబర్ నెల 30 వరకు జరుగు నమోదు కార్యక్రమంలో నమోదు చేసుకోగలరు. అలాగే టైలరింగ్ నందు అనుభవం కలిగిన మహిళలు టైలర్ ఉద్యోగాలకు నమోదు చేసుకోగలరు. నమోదుకు చివరి అవకాశంగా పరిమితి సీట్లు కలవని తెలిపారు.
ఆసక్తి ఉన్న మహిళలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9014184279, 9703105755, 8501005384, 8919311024, 9440883354.

గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం హాజరైన టీడీపీ సీనియర్ నాయకులు..

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17 (పామిడి రూరల్)
పామిడి మండల పరధి లో ఉన్నటువంటి ఖాదర్ పేట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో తేజోష్ణ, హాజరయ్యారు. ఖాదర్ పేట గ్రామం నందు 5 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలోఎంపీడీవో, ఈఓఆర్ డి మరియు టిడిపి నాయకులు పామిడి స్థానిక నాయకుడు ఆర్ ఆర్ రమేష్, మండల కన్వీనర్ ముసలి రెడ్డి, సోమనాథ్ రెడ్డి,హరి, స్కూల్ కమిటీ చైర్మన్, బూత్ కమిటీ మెంబర్లు, టీడీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

వాల్మీకి జయంతి రోజున నివ్వాళ్లుఅర్పించిన మాజీ టీడీపీ ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17 (పామిడి)
గుంతకల్లు పట్టణం నందు గురువారం రోజున వాల్మీకి జయంతి సందర్భంగా కేశప్ప ఆధ్వర్యంలో పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్ కూడలిలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి, యాళ్లప్పఆధ్వర్యంలోసత్యనారాయణపేట మార్కెట్ లోఉన్నవిగ్రహనికిపూలమాలవేసినివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవివాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులకు, ప్రజలకుశుభాకాంక్షలు,తెలియజేశారు.ఆమహనీయుడిని స్మరించుకుంటు ఆ మహర్షిఅడుగుజాడల్లోనడవాలనిప్రజలనుమరియువాల్మీకి,సోదరులకుతెలియ జేశారు,ఈకార్యక్రమంలోపవన్‌గౌడ్,కేశప్ప,సుంకన్న,ముక్కన్నరామాంజనేయు లు,గిడ్డయ్య,శ్రీనివాసులు,సురేంద్ర, శివయ్య, ఉదడాల శివ, ఉదయ్ కిరణ్,మరియు వాల్మీకి కులస్తులు, టీడీపీ శ్రేణులు, మరియు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

ఆదికవి మహర్షి వాల్మీకి జయంతిని...!! ఎన్డీఏ కూటమి అధికారికంగా ప్రకటించడం...!!

ఎన్డీఏ కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ బిజెపి నాయకులు, వాల్మీకి అభిమానులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 17 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా అందిచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి అధికారికంగా ప్రకటించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు!
ఈ సందర్భంగా ఆ మహనీయుడికి బిజెపి కార్యకర్తలు ,వాల్మీకి సోదరులతో కలిసి పుష్ప మలార్పణ చేశారు.
అనంతరం నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ మనదరం కుటుంబంలో పిల్లలతో సహా రామాయణం చదివించాలని. పెద్దలు గా ఆచరణకు ప్రయత్నించినప్పుడే కుటుంబ వ్యవస్థ బాగుంటుందన్నారు.

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఆయనే

జనసముద్రంన్యూస్, అక్టోబర్17,
పల్నాడు జిల్లా, మాచర్ల.
మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఆయనే అంటే మెట్టు గోవింద రెడ్డేనని నిరూపించారు. ఇక వివరాల్లోకి వెళ్తే... మానసిక పరిస్థితి బాగోలేని ఒక వృద్ధురాలిని పొన్నూరు లోని భూతాల స్వామి ఆశ్రమంలో చేర్పించి మెట్టు గోవిందరెడ్డి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. మాచర్ల పట్టణంలో జయప్రద అనే 75 సంవత్సరముల వయస్సు గల మహిళ ప్రైవేట్ హాస్పిటల్లో నర్సుగా,ఇళ్లల్లో పాచి పనిచేస్తూ గత 20 సంవత్సరాలుగా జీవనం సాగిస్తుంది. అకస్మాత్తుగా ఆమెకు పెరాలసిస్ స్ట్రోక్ వచ్చి రెండు కాళ్లు, చేతులు , మానసిక స్థితి కూడా కోల్పోయింది. నా అనేవారు ఎవరు లేకపోవడంతో రోడ్డు మీదనే కాళ్లు వీడుచుకుంటూ అడుక్కుంటూ జీవనం సాగిస్తుంది . ప్రతిరోజు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ఆ మహిళను గమనించి రోడ్డు మీదనే మూడు పూటలు ఆహారం అందిస్తున్నారు. కానీ గత వారం రోజుల నుంచి ఆమె పరిస్థితి బాగా ఇబ్బందికరంగా ఉంది. ఇది గమనించిన స్థానికులు గోవిందరెడ్డి కి తెలియజేయగా తక్షణమే మెట్టు గోవిందరెడ్డి స్పందించి గురువారం గంధ్రకోట ప్రసాద్ మాస్టర్ తో కలిసి స్వయంగా తీసుకెళ్లి పొన్నూరు లోని గోతాలస్వామి వారి ఆశ్రమంలో చేర్పించారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు మెట్టు గోవింద రెడ్డి ని, గంధ్రకోట ప్రసాద్ ని అభినందించారు.

కారంపూడి మండల బ్రహ్మనాయుడు జడ్పీ పాఠశాలలో జరిగిన" డిస్లెక్సియా అవేర్నెస్ మంత్" కార్యక్రమం మరియు అవగాహన ర్యాలీ

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 17, పల్నాడు జిల్లా, కారంపూడి.
పట్టణంలోని బ్రహ్మనాయుడు జడ్పీ పాఠశాల నందు 'డిస్లెక్సియా అవేర్నెస్ మంత్' మరియు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగినది .
ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్దిష్ట అభ్యసన వైకల్యాలపై అవగాహన కలిగించారు. పిల్లల అభ్యసన పురోగతిని పెంచటం కోసం తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల విద్యాశాఖ అధికారి – 2 రవికుమార్ మాట్లాడుతూ
డిస్లెక్సియా అనేది ఒక వయసులో వారు సాధారణంగా చదువగలిగిన దానికన్నా తక్కువగా చదివేలా చేసే ఒక లోపం. దీనిని 1960 వ దశకం వరకు"వర్డ్ బ్లైండ్‌నెస్"అనేవారు. ఇది వేర్వేరు వ్యక్తులలో వేర్వేరు స్థాయిలలో ఉంటుంది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు అనంత శివ, వెంకటేశ్వర్లు నాయక్ , రవికుమార్ , సిఆర్పీ శ్రీనివాస్ , భవిత పాఠశాల అధ్యాపకులు గోపవరపు మల్లిఖార్జునరావు, యన్.మాధవి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన మద్యం షాపులు నేటి నుండి ప్రారంభం సీఐ కే శ్రీనివాసరావు

దొనకొండ అక్టోబర్ 17 జనసముద్రం న్యూస్ :
మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం టెండర్లపై పలువురు టెండర్లు వేయడమైనది ఇందులో భాగంగా కే శ్రీనివాసరావు సిఐ దర్శి పాత మద్యం షాపులు పర్మిషన్ ముగియడంతో క్రొత్త మద్యం షాపులు ప్రారంభమవుతున్నాయంటూ పాత మద్యం బాటిళ్లు గోడౌన్ పంపిస్తున్నట్లుగా నూతన టండర్లు పాడుకున్న వ్యక్తులకి మరల నూతన సరుకు అందించనున్నట్లు సీఐ ప్రొబిషన్ కే శ్రీనివాసరావు తెలిపారు, దొనకొండ లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టండర్ల ప్రక్రియలో భాగంగా దొనకొండ లో మూడు మద్యం షాపులకు టెండర్లు వేయటం జరిగింది ఇందులో లాటరీ ద్వారా తీసిన వ్యక్తులు రేపటినుండి కొత్త మద్యం షాపులో ప్రారంభించనున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు ఇందులో భాగంగా నిలువ ఉన్న సరుకును లెక్క చూసి గోడౌన్ కు పంపించనున్నట్లు నూతన టెండర్లు ప్రక్రియ లైసెన్సులు వచ్చినవారు కొత్త మద్యం తెచ్చుకొనుటకు వారికి అంగీకారాన్ని తెలియజేస్తూడేట్ఎక్స్ పైడ్ అయిపోయిన మద్యం బాటిల్ను గోడౌన్ పంపించనున్నట్లు తెలియజేశారు.
ఈ సందర్భంగా ప్రొబిషన్ సీఐ కే శ్రీనివాస్ రావు జన సముద్రం న్యూస్ తో తో మాట్లాడుతూ ఈరోజు నుండి నూతన మద్యం షాపులు ప్రారంభమవుతున్నాయంటూ ఆయన తెలియజేశారు పాత మద్యం బాటిల్లు పాత స్టోరేజ్ సరుకుని గోడౌన్ పంపిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ విఆర్ఓ హరినారాయణ మరియు సిబ్బంది సీఐ ప్రొబిషన్ కే శ్రీనివాసరావు, నాగరాజు, కదం, ఫిరా, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

క్రైస్తవ మిషనరీ స్థలాలలో అక్రమ నిర్మాణ కట్టడాలు ఆపాలి : పాపర్టీ కస్టోడియల్ రెవరెండ్ కనుమూరు జయరాజ్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బూధాలు బాబురావు

జనసముద్రంన్యూస్, అక్టోబర్17, పల్నాడు జిల్లా,నర్సరావుపేట.
పట్టణంలోని హోర్డ్ జూనియర్ కాలేజ్ కాంపౌండ్ 12 ఎకరాలు, ఏబీఎన్ వెస్ట్ కాంపౌండ్ 3.75 ఎకరాల ఆస్తిని కొంతమంది వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని క్రైస్తవ మిషనరీ స్థలాలలోఅక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని గురువారం క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ అధికారి రెవరెండ్ కనుమూరి జయరాజు మరియు బిఎస్పి జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు పల్నాడు జిల్లా కలెక్టర్ ని మరియు పల్నాడు జిల్లా ఎస్పీ ని కలిసి అక్రమ కట్టడ నిర్మాణాల ఆపాలని వారికి వినతి పత్రం అందించడం జరిగింది. వారు స్పందిస్తూ వెంటనే అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని కింది అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ పాస్టర్లు మరియు బాప్టిస్ట్ సంఘస్తులు పాల్గొన్నారు.

మహనీయుడు వాల్మీకి నివాళులర్పించిన రమేష్ నాయుడు

చిట్వేలి అక్టోబర్ 17,జనసముద్రంన్యూస్,
అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా అందిచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి రాజంపేటలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం చాలా గర్వంగా ఉందని ఆయన ఎన్డీఏ కూటమికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు
ఈ సందర్భంగా ఆ మహనీయుడికి బిజెపి కార్యకర్తలు ,వాల్మీకి సోదరులతో కలిసి పుష్ప మలార్పణ చేశారు.
అనంతరం నాగోతు రమేష్ నాయుడు గారు మాట్లాడుతూ మనదరం కుటుంబంలో పిల్లలతో సహా రామాయణం చదివించాలని. పెద్దలు గా ఆచరణకు ప్రయత్నించినప్పుడే కుటుంబ వ్యవస్థ బాగుంటుంది అన్నారు

సాఫ్ట్ బాల్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన మాచర్ల సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల.
ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు 64వ జాతీయ సాఫ్ట్బాల్ క్రీడలు నంద్యాల పట్టణంలోని గురురాజా హైస్కూల్లో జరిగాయి. ఈ పోటీలలో భారతదేశంలోని 29 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. మన ఆంధ్రప్రదేశ్ జుట్టు తృతీయ స్థానంలో నిలిచింది.
ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ జట్టులో మన మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఆలేటి కార్తీక్ అద్భుతంగా ఆడి జట్టు గెలుపులో ప్రధాన పాత్ర వహించాడు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం కార్తీక్ ను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత మాట్లాడుతూ కార్తీక్ జాతీయ జట్టుకు మరియు అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లా పెద్దవేగి లో జరిగిన ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ విద్యార్థి గణేష్ పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి గుంటూరు జిల్లా జట్టు గెలవడంలో కీలకపాత్ర వహించాడు. వీరిద్దరిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు మత్తే కుమార్, ప్రతాప్, ఉపాధ్యాయులు సంతోష్ రత్న ప్రకాష్, వెంకట్, వినేష్, మణి, నాగేశ్వరరావు, ప్రసాద్, చైతన్య, మరియు ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

మానస వైన్స్ నూతన ప్రారంభోత్సవం లో పాల్గొన్న కొమెర

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 17,
పల్నాడు జిల్లా, మాచర్ల .
పట్టణంలో గురువారంకంభంపాటి అనీల్ కుమార్ నూతనంగా ప్రారంభించిన మానస వైన్స్ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చిట్వేలు లో ఘనంగా వాల్మీకి జయంతి

చిట్వేలి అక్టోబర్ 17 జన సముద్రం
చిట్వేల్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా అందిచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి చిట్వేలి లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం చాలా గర్వంగా ఉందని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్య తెలియజేశారు
ఈ సందర్భంగా ఆ మహనీయుడికి ఉపాధ్యాయులు సిఆర్పి లతో కలిసి , ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు
మాట్లాడుతూ మనదరం కుటుంబంలో పిల్లలతో సహా రామాయణం చదివించాలని. పెద్దలు గా ఆచరణకు ప్రయత్నించినప్పుడే కుటుంబ వ్యవస్థ బాగుంటుంది అన్నారు రామాయణంలో వాల్మీకి రాముడు జీవిత చరిత్రను అత్యుత్తమంగా తెలియజేసి ప్రపంచానికి ఆదర్శ పురుషుడిగా నిలిపాడని వారు కొనియాడారు రాములు దేవాలయం లేని గ్రామం ఎక్కడ దాదాపు ఉండదని ప్రస్తుతం మన జీవితంలో రాముడు అంతగా మిళితమై ఉన్నాడని రాముడు గురించి ప్రపంచానికి తెలియజేసిన వాల్మీకి గొప్పతనాన్ని ఎంత చెప్పినా తక్కువేనని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు హాజరైన ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్..

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17 (పామిడి)
పామిడి పట్టణంలో ఉన్నటువంటి వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మరియు ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్న ఏడిసిసి,బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా మరియు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామాంజినేయులు ,వాల్మీకి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య ,బండి శివ , బోయ రామాంజినేయులు , నల్లప్ప , లింగామయ్య, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram